RNI Reg-No. APTEL/2002/07373

Postal Registration No.VJ/215/2025-27

# నేటి మనదేశమ్

NETIMANADESAM TELUGU DAILY

తెలుగు దినపత్రిక

Simultaneously published from Vijayawada, Visakhapatnam, Tirupati & Hyderabad

సంపుటి :24 Vol. No.24 సంచిక : 54 Issue No. 54 విజయవాడ Vijayawada సంపాదకులు: కె.ఎస్.రంగశాయి: శనివారం 21-02-2026 Saturday, February 21 2026 పేజీలు : 8 Pages: 8 వెల: రూ.1-00 Price Rs.1-00

## విద్యుత్ రంగాన్ని వైకాపా సర్వనాశనం చేసింది

మంత్రి గొట్టిపాటి రవికుమార్



**అమరావతి, ఫిబ్రవరి 20 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** విద్యుత్ రంగం.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మూల స్తంభం అని ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. దేశంలో విద్యుత్ సంస్కరణలకు నాంది మిగతా 2లో..

## వ్యాపారి ఇంట్లో సీక్రెట్ వాల్.. దాని వెనుక రూ.కోట్ల బంగారం




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 (ఆర్ఎన్ఎ):** పాత సినిమాల్లో చూపించినట్టుగా రాజస్థాన్‌లోని ఒక వ్యాపారి ఇంట్లో సీక్రెట్ వాల్.. దానివెనక రూ.కోట్లు విలువచేసే బంగారమున్న స్ట్రాంగ్‌రూమ్ బయటపడింది. ఇదంతా చూసి ఐటీ సోదాలకు వచ్చిన అధికారులు విస్తుపోయారు. రూ.100కోట్ల పన్ను ఎగవేత ఆరోపణల్లో భాగంగా కన్హా గ్రూప్ కార్యాలయాల్లో సోదాలు జరిగాయి. జాతీయ మీడియా కథనాల ప్రకారం.. ప్రముఖ ఫుడ్ అండ్ బెవరేజ్ సంస్థ కన్హా గ్రూప్‌పై పన్ను ఎగవేత ఆరోపణలు రావడంతో మూడు రోజులుగా ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. మొత్తం ఆరు నగరాల్లో ఉన్న 33 ప్రాంతాల్లో బుధవారం నుంచి తనిఖీలు జరుగుతున్నాయి. తొలి రెండు రోజుల్లో గ్రూప్ యజమాని ఇల్లు, ఆఫీస్‌లో అనుమానాస్పద దస్త్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇక మూడో రోజు సోదాల్లో వారికి సీక్రెట్ వాల్ కనిపించింది. దానిని మిగతా 2లో..

## బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్‌కు బెదిరింపులు

### 10కోట్లు డిమాండ్ చేసిన బిష్ణోయ్ గ్యాంగ్



**ముంబై, ఫిబ్రవరి 20 (ఆర్ఎన్ఎ):** బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్‌కు బెదిరింపులు వచ్చాయి. 10 కోట్లు ఇవ్వాలని లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి బెదిరింపు వచ్చినట్లు తెలుస్తోంది.అమెరికాలో రిజిస్టర్ అయిన ఫోన్ నెంబర్ నుంచి వాయిస్ నోట్ రూపంలో బెదిరింపు వచ్చిందని ఓ మీడియా కథనం పేర్కొన్నది. ఈ కేసులో ముంబై పోలీసులు దర్యాప్తు మొదలుపెట్టారు. క్రైం బ్రాంచ్ నేతృత్వంలో దర్యాప్తు మొదలైంది. నెంబర్ ఎక్కడిదో కనుక్కొనేందుకు అమెరికా భద్రతా సిబ్బందితో మిగతా 2లో..

## ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌పై రకరకాల వ్యాఖ్యానాలు


### కాంగ్రెస్‌లో భిన్నాభిప్రాయాలు..అభినందించిన శశిథరూర్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 (ఆర్ఎన్ఎ):** ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌పై రకరకాల వ్యాఖ్యానాలు వచ్చాయి. ప్రధానంగా కాంగ్రెస్‌లో దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ మరోసారి కేంద్ర ప్రభుత్వంపై ప్రశంసలు కురిపించారు. ఢిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ చాలా బాగా జరిగిందంటూ కొనియాడారు. పెద్ద కార్యక్రమాల్లో కొన్ని అవాంతరాలు జరుగుతుంటాయని.. అయినా కూడా కేంద్రం చాలా బాగా నిర్వహించిందని మెచ్చుకున్నారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ఏఐ సమ్మిట్‌ను విమర్శించారు. 'అస్తవ్యస్తమైన ప్రజా సంబంధాల ప్రదర్శన' అని అభివర్ణించారు. చైనా ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. అలాగే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే కూడా తీవ్రంగా తప్పుపట్టారు. ఫిబ్రవరి 17న జరిగిన శిఖరాగ్ర సమావేశాల ప్రారంభ రోజున పొడవైన క్యూలు, భారీ జనసమూహం, లాజిస్టికల్ సమస్యలు ఉన్నట్లు వార్తలు వచ్చాయి. భద్రతా సిబ్బంది నుంచి స్పష్టమైన సూచనలు లేకుండానే గేట్లు మూసేశారని సందర్శకులు తెలిపారు. పెద్ద ఎత్తున వార్తలు హల్‌చల్ చేశాయి. అలాగే గ్రేటర్ నోయిడాకు చెందిన గల్గోటియాస్ విశ్వవిద్యాలయం వివాదానికి దారితీసింది. 'ఓరియన్' అనే రోబోటిక్ కుక్కపై విమర్శలు రావడంతో ఆ విశ్వవిద్యాలయాన్ని ఎక్స్‌పో స్థలాన్ని ఖాళీ చేయమని మిగతా 2లో..

## గోదావరి పుష్కరాలకు భారీగా ఏర్పాట్లు

### నది కాలుష్యం కాకుండా కాపాడుతాం... అసెంబ్లీలో మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడి



**అమరావతి, ఫిబ్రవరి 20 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఏపీ అసెంబ్లీ సమావేశాలుఏడో రోజు ప్రారంభమయ్యాయి. సభ మొదలైన వెంటనే డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు ప్రశ్నోత్తరాలను చేపట్టారు. గోదావరి పుష్కరాల సందర్భంగా నది కాలుష్యం జరగకుండా తీసుకునే చర్యలపై ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి నిమ్మల రామానాయుడు సమాధానమిచ్చారు. 2027 జూన్ 26 నుంచి జులై 7 వరకు 12 రోజుల పాటు గోదావరి పుష్కరాలు మిగతా 2లో..




## భవిష్యత్తులో అమరావతి క్వాంటమ్‌పై చర్చిస్తారు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 (ఆర్ఎన్ఎ):** అమరావతి క్వాంటం వ్యాలీ గురించి ప్రపంచమంతా మాట్లాడే రోజు సమీప భవిష్యత్‌లో వస్తుందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రపంచానికి క్వాంటం కంప్యూటింగ్‌కు సంబంధించిన పరికరాలను కూడా తయారు చేసేలా క్వాంటం ఎకోసిస్టమ్‌కు రూపకల్పన చేసినట్లు తెలిపారు.ఏపీలో స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడిటెక్ పార్క్‌లాంటి ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు ఉన్నాయని వివరించారు. ఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026లో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ప్రపంచ క్వాంటమ్ - ఏఐ రంగాలకు చెందిన దిగ్గజం మిగతా 2లో..

- కంప్యూటింగ్ పరకరాలకు క్వాంటం ఎకోసిస్టమ్‌కు రూపకల్పన
- డీప్ టెక్నాలజీ రంగంలో మరింత ముందుకెళ్లేలా దృష్టి
- స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్‌టెక్ పార్క్ లాంటి పారిశ్రామిక క్లస్టర్లు
- ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026లో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు
- పలు సంస్థలతో ఎంఓయూలు కుదుర్చుకున్న ఏపి ప్రభుత్వం

## పోలీస్ క్రీడలు ప్రారంభించిన మంత్రి అనిత

### పని ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగిస్తాయని వెల్లడి




**అమరావతి, ఫిబ్రవరి 20 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** అమరావతిలోని మంగళగిరి 6వ బెటాలియన్ ఏపీఎస్పీ వేదికగా జరిగిన రెండవ ఆల్ ఇండియా పోలీస్ సౌత్ జోన్ టి20 క్రికెట్ టోర్నమెంట్‌ను ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఇతర ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరంతరం ప్రజా భద్రత కోసం 24 గంటలు శ్రమించే మన పోలీసు సోదరులకు మానసిక ఉల్లాసం మరియు ఐక్యతను పెంపొందించడానికి ఇటువంటి క్రీడలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. సుమారు 6 రాష్ట్రాల నుండి వచ్చిన 10 జట్లకు శుభాకాంక్షలు తెలుపుతూ.. క్రీడల్లో గెలుపోటముల కంటే క్రీడా స్ఫూర్తితో పాల్గొనడమే ముఖ్యమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మన అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుకు సాగుతున్న తరుణంలో, ఇలాంటి జాతీయ స్థాయి క్రీడా కార్యక్రమాలు ఇక్కడ జరగడం శుభపరిణామమని పేర్కొన్నారు. ఫిబ్రవరి 20 నుండి 24 వరకు ఈ టోర్నమెంట్ జరగనుంది.

## ఇనాం భూముల సమస్య త్వరలోనే పరిష్కారం

### మంత్రి అనగాని సత్యప్రసాద్



**అమరావతి, ఫిబ్రవరి 20 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్ శాఖలను ఒకే డిజిటల్ వ్యవస్థ కిందకు తీసుకొచ్చినట్లు మంత్రి అనగాని సత్యప్రసాద్ అసెంబ్లీలో తెలిపారు. పాత రికార్డులు స్కాన్ చేసి, శాశ్వత డిజిటల్ గుర్తింపుతో భద్రపరుస్తున్నట్లు చెప్పారు. రెవెన్యూ శాఖకు బడ్జెట్ కేటాయింపులపై మిగతా 2లో..

## చెప్పులు, షూస్‌తో వెళ్లారు..చూడండి

- అయితే సవాల్‌కు కట్టుబడి రాజీనామా చేయండి
- వైసిపి ఎమ్మెల్సీలకు మంత్రి గుమ్మడి సంధ్యారాణి సవాల్



**అమరావతి, ఫిబ్రవరి 20 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఏపీ శాసనమండలిలో వైసీపీ సభ్యులు వేంకటేశ్వరుడి ఫొటోలు, ప్లకార్డులతో నిరసనకు దిగడం ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. చెప్పులు, బూట్లతో దేవుడిని అవమానించారంటూ కూటమి సభ్యులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే చెప్పులు, బూట్లు వేసుకుని దేవుడి ఫొటోతో తాము సభలోకి వెళ్లినట్లు ఒక్క ఫోటో, వీడియో చూపించినా ఎమ్మెల్సీగా రాజీనామా చేస్తానంటూ వైసీపీ ఎమ్మెల్సీ మాధవరావు సవాల్ విసిరారు. ఈ ఛాలెంజ్‌పై వెంటనే స్పందించిన మంత్రి గుమ్మడి సంధ్యారాణి.. వైసీపీ సభ్యులు మండలిలో చెప్పులతో ఉన్న వీడియోను బయటపెట్టారు. ఎమ్మెల్సీగా రాజీనామా చేయాలని మాధవరావును మంత్రి డిమాండ్ మిగతా 2లో..

## బెంగాల్ సర్ ప్రక్రియ ప్రహసనం

- పరస్పర విమర్శలు సాగడంపై దురదృష్టకరం
- వివాదాల పరిష్కారానికి జ్యుడిషియల్ అధికారుల నియామకం
- హైకోర్టుకు ఓటర్ల జాబితాల సవరణ పక్రియ పర్యవేక్షణ
- సుప్రీంకోర్టు ధర్మాసనం సంచలన నిర్ణయం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 (ఆర్ఎన్ఎ):** ఓటర్ రోల్ క్లీన్-అప్ డ్రైవ్ విషయంలో పశ్చిమబెంగాల్ ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ మధ్య పరసర్ప నిందారోణపలు చోటుచేసుకోవడం, ఎస్ఐఆర్ పక్రియపై సంక్లిష్ట పరిస్థితులు తలెత్తిన నేపథ్యంలో సుప్రీంకోర్టు శుక్రవారంనాడు సంచలన నిర్ణయం తీసుకుంది. ఓటర్ల జాబితాల సవరణపై దురదృష్టకరమైన విమర్శల ఆట కొనసాగుతోందని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఓటర్ల జాబితాల సవరణ పక్రియను పర్యవేక్షించేందుకు న్యాయాధికారులను నియమించాలని కోల్‌కతా హైకోర్టును ఆదేశించింది. ఎస్ఐఆర్‌లో అభ్యంతరాలు, వివాదాలను జ్యుడిషియల్ ఆఫీసర్లు పరిష్కరిస్తారని పేర్కొంది. రాజ్యాంగ బద్ధ వ్యవస్థలైన రాష్ట్రం, ఎన్నికల కమిషన్ మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణల పర్వం నడుస్తోంది. దీంతో ఎస్ఐఆర్ పక్రియ అభ్యంతరాలు, వివాదాల మధ్య చిక్కుకుంది' అని సీజేఐ సూర్యకాంత్ పేర్కొన్నారు. ఎస్ఐఆర్ కోసం పనిచేస్తున్న జిల్లా జడ్జి హోదాలో ఉన్న మాజీ న్యాయాధికారులను కూడా మిగతా 2లో..

**మొదటి పేజీ తరువాయిలు**

## ఇనాం భూముల సమస్య త్వరలోనే పరిష్కారం

అసెంబ్లీలో మంత్రి మాట్లాడారు. 22ఏ నిషేధిత జాబితా భూముల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నట్లు తెలిపారు. 22ఏ భూముల తొలగింపు సులభతరం చేసేలా అధికారాలు బదలాయింపు చేస్తున్నామన్నారు. జాబితా నుంచి ప్రైవేట్ భూములను తొలగించే అధికారం ఆర్డీవోలకు అప్పగించినట్లు వివరించారు. "భూములను 22ఏలో చేర్చాలంటే రిజిస్టర్డ్ పోస్ట్, ఈ కేవైసీ ద్వారా నోటీసులు ఇవ్వాలి. కచ్చితమైన విచారణ చేసి, సరైన కారణాలతో ఉత్తర్వులు ఇవ్వాలి. పదేళ్ల క్రితం కేటాయించిన ఇళ్ల స్థలాలకు పూర్తి హక్కులు ఇస్తున్నాం. ఇనాం భూములపై జీవోను త్వరలోనే పరిష్కారం చూపిస్తుంది. రికార్డులు ట్యాంపర్ చేసేందుకు వీల్లేకుండా చర్యలు చేపట్టాం" అని అనగాని వివరించారు.

## ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌పై రకరకాల వ్యాఖ్యానాలు

కోరారు. ఇదిలా ఉంటే ఏఐ సమ్మిట్ నిర్వహణను రాహుల్ గాంధీ తప్పుపడితే.. శశిథరూర్ మాత్రం అభినందించారు. శిఖరాగ్ర సమావేశానికి వెళ్లే అవకాశం నాకు లభించకపోయినా శుక్రవారం నేను ఇక్కడ మాట్లాడుతున్నాను. నాకు అర్థమైనంత వరకు మొదటి రెండు రోజులు చాలా బాగా గడిచాయి. కొన్ని లోపాలు, కొన్ని సంస్థాగత విషయాలు ఉన్నాయి. ఇవి ఒక పెద్ద కార్యక్రమంలో జరుగుతాయని శశిథరూర్ తెలిపారు. ఇటీవలే శశిథరూర్‌తో కాంగ్రెస్ పెద్దలు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయా సమస్యలపై చర్చించారు. కేరళ ఎన్నికల వేళ ఇదో శుభపరిణామంగా భావించారు. మళ్లీ ఇంతలో ఏమైందో ఏమో తెలియదు గానీ.. మరోసారి కేంద్ర ప్రభుత్వాన్ని శశిథరూర్ ప్రశంసించారు.

## వ్యాపారి ఇంట్లో సీక్రెట్ వాల్.. దాని వెనుక రూ.కోట్ల బంగారం

బద్దలుకొట్టి చూడగా.. వెనక ఒక రూమ్ ఉంది. దానిలో కోట్లు విలువచేసే బంగారు నగలు ఉన్నాయి. ఇప్పుడు ఆ మొత్తాన్ని లెక్కిస్తున్నారు. భారీగా వెలుగుచూసిన ఈ సంపద దర్యాప్తు తీరునే మార్చి వేయనుందని అధికారులు పేర్కొన్నారు. ఇది కేవలం పన్ను ఎగవేత కిందికే రాదని, ప్రభుత్వ కళ్లు గప్పి సంపదను దాచి పెట్టడానికి చేసిన పక్కా ప్లాన్ అని వెల్లడించారు. బంగారంతో పాటు రూ.50లక్షల మేర నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ గ్రూప్‌నకు చెందిన పది బ్యాంక్ లాకర్లు బయటపడ్డాయి. వాటిలో కూడా లెక్కలోకి రాని నగదు, బంగారం ఉండొచ్చని భావిస్తున్నారు. 2008లో ఈ కన్నా గ్రూప్‌ను నట్వర్‌లాల్ స్థాపించారు. ఈ సంస్థ స్వీట్స్, బేకరీ ఉత్పత్తులను విక్రయిస్తోంది. దీని యజమానులు రూ.100 కోట్ల వరకు పన్ను ఎగవేతకు పాల్పడి, ఆ మొత్తాన్ని లగ్జరీ హోటళ్లలో పెట్టుబడి పెట్టారన్న ఆరోపణలు ఉన్నాయి. ఆ హోటళ్లలోనూ ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల వేళ కూడా ఈ గ్రూప్ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. కస్టమర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదనే ఉద్దేశంతో వాటిని కొనసాగించేందుకు అధికారులు అనుమతించారు.

## బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్‌కు బెదిరింపులు

పోలీసులు టచ్‌లో ఉన్నారు. బెదిరింపులకు పాల్పడిన వారిని గుర్తించే పనిలోపడ్డారు. సాంకేతిక ఆధారాల కోసం అధికారులు వెతుకుతున్నారు. కాల్ డేటా రికార్డులు, డిజిటల్ ఆనవాళ్లను పరిశీలిస్తున్నారు. ముందస్తు జాగ్రత్తగా బాలీవుడ్ స్టార్ రణ్‌వీర్ సింగ్‌కు భద్రతను పెంచనున్నారు. గతంలో కూడా లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ బెదిరింపులకు పాల్పడింది. ఆ గ్యాంగ్ అనేక మంది సెలబ్రిటీలను బెదిరించిన దాఖాలు ఉన్నాయి.

## విద్యుత్ రంగాన్ని వైకాపా సర్వనాశనం చేసింది

పలికిన వ్యక్తి.. చంద్రబాబు అని కొనియాడారు. అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చలో ఆయన మాట్లాడారు. వైకాపా ప్రభుత్వం.. విద్యుత్ వ్యవస్థను సర్వనాశనం చేసిందని మండిపడ్డారు. గత ప్రభుత్వం ట్రూఅప్ ఛార్జీల పేరుతో ప్రజలపై రూ.30వేల కోట్ల భారం వేసిందన్నారు. "రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో పెట్టుబడిదారులను గత వైకాపా ప్రభుత్వం రాష్ట్రం నుంచి తరిమికొట్టింది. అప్పుల్లో ఉన్న విద్యుత్ వ్యవస్థను మా ప్రభుత్వం గాడిలో పెడుతోంది. దేశంలో తొలిసారి 13 పైసలు ట్రూడౌన్ చేసిన ఘనత మా ప్రభుత్వానిదే. ఇంటిగ్రేటెడ్ క్లీన్‌ఎనర్జీ పాలసీ ద్వారా 160 గిగావాట్ల విద్యుదుత్పత్తి మా లక్ష్యం. ఆక్వా రైతులకు రూ.1.5కే యూనిట్ విద్యుత్ ఇస్తున్నాం. యూనిట్ కొనుగోలు ధరను రూ.6.35కు తగ్గించి రూ.340 కోట్లు ఆదా చేశాం. ఎస్సీ, ఎస్టీలకు పూర్తి రాయితీతో పీఎం సూర్యఘర్ అమలు చేస్తున్నాం" అని మంత్రి గొట్టిపాటి సభకు వివరించారు.

## గోదావరి పుష్కరాలకు భారీగా ఏర్పాట్లు

జరుగనున్నాయని తెలిపారు. ఈ పుష్కరాల్లో నది పవిత్రతను కాపాడటం సహా కాలుష్యాన్ని నియంత్రించేలా ప్రభుత్వం నిబద్ధతతో వ్యవహరిస్తుందని అన్నారు. డ్రెయిన్లతో పాటు, పరిశ్రమల నుంచి వెలువడే కాలుష్యం వల్ల నదికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. భక్తుల రద్దీ పెరిగే అంచనాతో స్నాన ఘట్టాల సంఖ్యను పెంచామని వివరించారు. వివిధ శాఖల సమన్వయంతో నది కాలుష్యం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. కాలుష్య నియంత్రణ మండలి సూచనలను కూడా పాటిస్తామని తెలిపారు. గోదావరి నది పవిత్రతను కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. కొన్ని చోట్ల జంతు కళేబరాలు, పౌల్ట్రీ వ్యర్థాలను నీటి వనరుల్లో కలిపేస్తున్నారని, ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరముందని నిమ్మల రామానాయుడు అభిప్రాయపడ్డారు.

# భవిష్యత్‌లో అమరావతి క్వాంటమ్‌పై చర్చిస్తారు

(మొదటి పేజీ తరువాయి)

సంస్థల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐబీఎం సహా వివిధ ప్రముఖ సంస్థలతో సీఎం చంద్రబాబు సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుంది. డీప్ టెక్నాలజీ రంగంలో మరింత ముందుకెళ్లేలా తమ ప్రభుత్వం దృష్టి సారిస్తోందని చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఏపీలో స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్‌టెక్ పార్క్ లాంటి ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ రంగాల్లో పెద్దఎత్తున పెట్టుబడులను ఆకర్షించటంతో పాటు.. క్వాంటం ఎకో సిస్టంను తీర్చిదిద్దుతున్నామని వివరించారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం నిర్వహిస్తున్న కృత్రిమ మేథస్సు ద్వారా పోటీతత్వం అంశంపై జరుగుతున్న రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌కు సీఎం చంద్రబాబు హాజరై.. తన అభిప్రాయాలను పంచుకు న్నారు. ఈ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లో కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్, వరల్డ్ ఎకనామిక్ ఫోరం సీఈఓ బోర్కే బ్రెండేతో కలిసి పాల్గొన్నారు. సమీప భవిష్యత్‌లో అమరావతి క్వాంటం వ్యాలీ గురించి ప్రపంచం అంతా మాట్లాడే రోజు వస్తుందని చెప్పుకొచ్చారు. గూగుల్ లాంటి సంస్థల రాకతో ఏపీలోని విశాఖపట్నం ఏఐ డేటా హబ్‌గా మారుతుందని తెలిపారు. ప్రపంచానికి క్వాంటం కంప్యూటింగ్‌కు సంబంధించిన పరికరాలను కూడా తయారు చేసేలా క్వాంటం ఎకో సిస్టం రూపకల్పన చేస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. దేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టాలన్న ఆకాంక్షతో ప్రధాని నరేంద్రమోదీ పనిచేస్తున్నారని.. దేశం దాన్ని సాధించి తీరుతుందని అన్నారు. ఆర్టిఫిషియల్



ఇంటెలిజెన్స్ అద్భుతాలను సాధిస్తుందనే విశ్వాసం తమకు ఉందని చెప్పుకొచ్చారు. పౌరులందరికీ ప్రయోజనం కలిగేలా సావరిన్ ఏఐని వినియోగించేందుకు ప్రభుత్వ పరంగా ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. డీప్ టెక్నాలజీ రంగంలో మరింత ముందుకెళ్లేలా ఏపీ దృష్టి సారిస్తోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఏపీలో క్వాంటమ్ - ఏఐ రంగాల్లో నైపుణ్యాభి వృద్ధి, మౌళిక వసతుల అభివృద్ధి కల్పించే దిశగా ఏడు ఒప్పందాలు కుదుర్చుకుంది సర్కార్.

ఏపీని క్వాంటమ్ - ఏఐ హబ్‌గా తీర్చిదిద్దడం... అమరావతిలోని క్వాంటమ్ వ్యాలీకి జాతీయ, అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చేలా ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంది. భవిష్యత్ టెక్నాలజీని అందిపుచ్చుకునేలా విద్యార్థులు, యువతకు ఏఐ - క్వాంటమ్ రంగాల్లో శిక్షణ, ప్రభుత్వ శాఖల్లో ఏఐ - క్వాంటమ్ వినియోగం, టెక్నాలజీ ద్వారా ప్రజలకు సేవలను సులభతరం చేయడం వంటి అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. క్వాంటమ్, ఏఐలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేసేందుకు యూనైటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ కంప్యూటింగ్ సెంటర్ తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదర్చుకుంది. అమరావతి క్వాంటమ్ వ్యాలీలో ఈ ఏడాది చివరి నాటికి ఏఐ క్వాంటమ్ ఎక్సలెన్స్ సెంటర్ ఏర్పాటు చేసేలా కార్యాచరణ. ఏఐ - క్వాంటమ్ డిజిటల్ ఎంబసీగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను తీర్చిదిద్దేలా ప్రణాళికలు. రాష్ట్ర ప్రభుత్వంతో జరిగిన ఒప్పందం కార్యక్రమానికి యూఎన్ఐసీసీ డైరెక్టర్ సమీర్ చౌహాన్ సహా ఆ సంస్థ ప్రతినిధులు హాజరయ్యారు.

# బెంగాల్ సర్ ప్రక్రియ ప్రహసనం

(మొదటి పేజీ తరువాయి)

ఈ ప్రక్రియ కోసం నియమించాలని, అసాధారణ పరిస్థితుల కారణంగా అసాధారణ ఉత్తర్వులు జారీ చేయాల్సి వచ్చిందని ఈ సందర్భంగా సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. న్యాయాధికారుల నియామకం, బాధ్యతలకు సంబంధించి సమగ్ర ప్లాన్ కోసం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తితో శనివారంనాడు సమావేశం కావాలని ఎన్నికల కమిషనర్, చీఫ్ సెక్రటరీ, పోలీస్ చీఫ్, ఇతర ఉన్నతాధి కారులను సుప్రీంకోర్టు ఆదేశించింది. జ్యుడిషియల్ ఆఫీసర్లు జోక్యం చేసుకోవాల్సిన పరిస్థితిని సృష్టించడంపై సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు వేసింది. 'రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందని ఆశించాం. అయితే కమ్యూనికేషన్ విషయంలో వ్యవహరించే తీరు ఇదేనా? ఫిబ్రవరి 9వ తేదీ ఆదేశాలకు ఫిబ్రవరి 17న స్పందించారు. 8,500 ఆఫీసర్లను పంపామంటారు. మేము మైక్రో అబ్జర్వర్లం కాదు. ఈ వ్యవహారం మాకు తీవ్ర అసంతృప్తిని కలిగిస్తోంది. రాష్ట్రాలు సహకరిస్తాయని మేము భావిస్తాం. మాకు ప్రైవేటు వివరణలు అవసరం లేదని సీజేఐ అన్నారు. ఎస్ఐఆర్‌పై జరుపుతున్న పోరాటాన్ని ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ఇటీవల ఢిల్లీకి తీసుకువెళ్లారు. ఎన్నికల కమిషన్ ఉన్నతాధికారులతో సమావేశానంతరం బహిరంగంగానే ఆమె హెచ్చరికలు చేశారు. ఎన్నికల కమిషన్ ముందు లక్షలాది మంది బాధితులను పెరేడ్ చేయిస్తామన్నారు. మమతా బెనర్జీ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారంటూ ఈసీ మండిపడింది. ఎన్నికల అధికారులు ఎంతో సంయమనంతో గౌరవంతో ఆమెతో మాట్లాడినట్లు తెలిపింది. అయితే బెంగాల్ ఓటర్ల జాబితా క్లీనప్ పేరుతో నిజమైన ఓటర్లను జాబితా నుంచి మినహాయించారని మమతా బెనర్జీ ఆరోపించారు. బీజేపీ పాలిత రాష్ట్రమైన అస్సాంలో ఎందుకు ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహించలేదని నిలదీశారు. ఎన్నికల సంఘం బీజేపీ ఏజెంట్‌గా వ్యవహరిస్తోందని తప్పుపట్టారు.

# శ్రీవారి లడ్డూ కల్తీని కప్పిపుచ్చే యత్నం

**మండలిలో వైసిపి సభ్యుల సిగ్గుమాలిన చర్య... తిరుమలేశుడి ఫోటోలతో డ్రామాలు దుర్మార్గం**

**మండిపడ్డ తెలుగుదేశం ఎంపిలు**

**అమరావతి, ఫిబ్రవరి 20 (నేటి మనదేశమ్ ప్రతినిధి):**శ్రీవారి కల్తీ లడ్డూ వ్యవహారంలో శాసనమండలిలో వైసీపీ నేతలు వేంకటేశ్వర స్వామి ఫొటోతో శుక్రవారం ఆందోళనకు దిగారు. ఈ విషయంపై వైసీపీ అధినేత జగన్‌మోహన్ రెడ్డిపై తెలుగుదేశం ఎంపీలు కలిశెట్టి అప్పలనాయుడు, సానా సతీశ్, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నిప్పులు చెరిగారు. వైసీపీ నేతలు డ్రామాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. మాజీ సీఎం వైఎస్ జగన్‌పై తెలుగుదేశం విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కలియుగ దైవం వేంకటేశ్వరస్వామి చిత్రపటాలు పట్టుకుని రాజకీయం చేస్తారా అని ధ్వజమెత్తారు. శాసనమండలిలో వైసీపీ తీరు సిగ్గు సిగ్గు అని ఎద్దేవా చేశారు. 'శ్రీవారి పవిత్ర లడ్డూలో కల్తీ జరిగిందని మాజీ టీటీడీ ఛైర్మన్ సుబ్బారెడ్డి ఒప్పుకుంటే.. కల్తీ జరగలేదని వైసీపీ నేతలు కంత్రి వేషాలు వేస్తున్నారని దెప్పిపొడిచారు. క్రీడా స్ఫూర్తి చాటే లోకేశ్‌తో.. ప్యాలెస్‌లో పబ్జీ గేమ్ ఆడుకునే జగన్ రెడ్డికి పోలికా?' అని అప్పలనాయుడు సెటైర్లు గుప్పించారు. శాసనమండలిలో వైసీపీ నేతలు ప్రవర్తించిన తీరును సభ్య సమాజం వ్యతిరేకిస్తోందని టీడీపీ ఎంపీ సానా సతీశ్ పేర్కొన్నారు. కలియుగ దైవం వేంకటేశ్వరస్వామి ఫొటోలను చెప్పులు వేసుకుని ప్రదర్శిస్తున్న తీరు వైసీపీ నేతల మూర్ఖత్వానికి నిదర్శనని ఎద్దేవా చేశారు. వైసీపీ నేతల పిచ్చి పరాకాష్టకు చేరిందని విమర్శించారు. జగన్ ఆనందం కోసమే ఆ పార్టీనేతలు ఇలా చేస్తున్నారా అని ప్రశ్నించారు. ఇలాంటి తప్పులు చేస్తూ వైసీపీ నేతలు కూడా పాపాలూ చేసే పరిస్థితి కొని తెచ్చుకుంటున్నారన్నారు. మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఎవరు చెప్పులు వేసుకుని రాలేదని చెప్పడం ఆశ్చర్యంగా ఉందని ఎంపీ సతీశ్ విమర్శించారు. సభ్య సమాజమంతా వైసీపీకి బుద్ధి చెప్పే సమయం వస్తుందని సానా సతీశ్ హెచ్చరించారు. లోకేశ్ క్రికెట్ చూడటానికి వెళ్తే జగన్‌కు వచ్చిన ఇబ్బందేమిటని ప్రశ్నించారు. లోకేశ్‌ను చూసి జగన్ రెడ్డికి జలసీ, కుళ్లు అని ఎద్దేవా చేశారు. జగన్ ఎక్కడికైనా వెళ్లాలంటే కోర్టు పర్మిషన్ తీసుకుని వెళ్లాలని విమర్శించారు. టీవీలో క్రికెట్ చూడాలని జగన్‌కు రాసిపెట్టి ఉందని.. ఆయన నేరస్థుడు కాబట్టి బయటకు వెళ్లి క్రికెట్ చూడలేని పరిస్థితి ఉందని ఎద్దేవా చేశారు. ఇతర దేశాలకు వెళ్లాలంటే జగన్ రెడ్డి న్యాయస్థానం నుంచి అనుమతి పొందాల్సి ఉంటుందని చెప్పుకొచ్చారు. టీటీడీ లడ్డూ అంశాన్ని డైవర్ట్ చేయడానికి హెరిటేజ్‌కు ముడిపెట్టారని ధ్వజమెత్తారు. జగన్ అండ్ కోను దేవుడు శిక్షిస్తారని.. వచ్చే ఎన్నికల్లో వైసీపీకి 11 మంది సభ్యులు కూడా మిగలరని సానా సతీశ్ సెటైర్లు వేశారు. శ్రీవారి కల్తీ లడ్డూ వ్యవహారంపై టీడీపీ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. అప్పన్న ఎవరి పీఏనో అందరికీ తెలుసని, ఆయనకు సహాయం చేయమని జగన్‌మోహన్ రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి గతంలో తనకు చెప్పారని అన్నారు. సహాయం చేసినందుకు ఆ నింద తనపై పడిందన్నారు. అప్పన్న ఎవరి పీఏనో దేశమంతా తెలుసునని ఎంపీ పేర్కొన్నారు.

## నేడు ఆలయాల్లో ప్రత్యేక పూజలు

**వైసిపి తీరుకు నిరసనగా కూటమి కార్యక్రమాలు**

**అమరావతి, ఫిబ్రవరి 20 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఏపీ ఎన్డీఏ కూటమి పక్షాలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. శాసనమండలిలో వైసీపీ సభ్యులు.. వేంకటేశ్వర స్వామి ఫొటోలతో చేసిన మహాపచారంపై ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించాయి. ఇందులో భాగంగా కూటమి పక్షాల నేతలు, మంత్రులు, పార్టీ అధ్యక్షులతో శుక్రవారం జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. శనివారం ఏపీలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో పూజలు, సంప్రోక్షణ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. అదే విధంగా పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రాల్లో కూటమి పక్షాల నేతలు ప్రెస్‌మీట్‌లు నిర్వహించి, దేవుడికి జరిగిన అపచారాన్ని ప్రజలకు వివరించాలని నిర్ణయించారు. కలిసివచ్చే, బావ సారూప్యత ఉన్న వివిధ మతాధిపతులు, స్వామీజీలతో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్ణయించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలకు వెంటనే సమాచారం పంపాలని అన్ని పార్టీల నాయకులకు ఆదేశాలు జారీ అయ్యాయి. శనివారం కావడంతో ఆలయాల వద్ద ప్రక్షాళన చేయాలని కొందరు కూటమి నేతలు కోరారు. ఇలా పలు కార్యక్రమాలు నిర్వహించాలని కూటమి సభ్యులు సూచించారు. అలాగే వైసీపీ విషయంపై భవిష్యత్ కార్యాచరణను ఖరారు చేయాలని చర్చించాయి. జూమ్ కాన్ఫరెన్స్‌లో వీటిపై నిర్ణయం తీసుకున్నారు.

## గంజాయి కేసులో వైసీపీ ఎంపీటీసీ నగేశ్ బాబు అరెస్ట్

**కాకినాడ, ఫిబ్రవరి 20 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** గంజాయి కేసులో వైసీపీ ఎంపీటీసీ నగేశ్ బాబుని కాకినాడ జిల్లా జగ్గంపేట పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. విశాఖపట్నం జిల్లా భీమిలి మండలం దాకమర్రికి చెందిన ఎంపీటీసీ చెల్లూరి నగేశ్‌బాబును అరెస్ట్ చేశారు. కిర్లంపూడి పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులో అతను పరారీలో ఉన్నాడు. 20 కేజీల గంజాయిని కారులో తరలిస్తుండగా గతేడాది సెప్టెంబర్‌లో పోలీసులు పట్టుకున్నారు. అయితే ఈ కేసులో ఏ8గా ఎంపీటీసీ నగేశ్‌బాబు ఉన్నారు. ఆ తర్వాత అతను పరారయ్యాడు. ఈరోజు ఎట్టకేలకు అతడిని పోలీసులు అరెస్ట్ చేశారు.

## ఫిరాయింపు ఎమమెల్సీలకు నోటీసులు

**అమరావతి, ఫిబ్రవరి 20 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఫిరాయింపు ఎమ్మెల్సీలకు ఏపీ మండలి నుంచి నోటీసులు జారీ అయ్యాయి. ఫిరాయింపు ఎమ్మెల్సీలకు మండలి ఛైర్మన్ మోషేన్ రాజు నోటీసులు జారీ చేశారు. రాజీనామా చేసిన ఎమ్మెల్సీలు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ నెల 25, 26న విచారణకు హాజరవ్వాలని నోటీసుల్లో స్పష్టం చేశారు. ప్రలోభాలకు లోనై ఫిరాయించారనే వైఎస్సార్‌సీపీ ఫిర్యాదు నేపథ్యంలో విచారణకు రావాలని మండలి ఛైర్మన్ నోటీసులు జారీ చేశారు. బల్లి కల్యాణ చక్రవర్తి, జయ మంగళ వెంకట రమణ, మర్రి రాజశేఖర్, పద్మ శ్రీ, సునీతలకు నోటీసులు జారీ అయ్యాయి. వీరంతా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందినవారు, కానీ రాజీనామాలు చేసి టీడీపీలో చేరారు. దీనిపై మండలి ఛైర్మన్‌కు వైఎస్సార్‌సీపీ ఫిర్యాదు చేయగా, వారికి తాజాగా నోటీసులు జారీ చేశారు.

# చెప్పులు, షూస్‌తో వెళ్లారు..చూడండి

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. ఈ సందర్భంగా గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ.. వేంకటేశ్వరస్వామి ఫొటోలను.. ప్లకార్డుల తరహాలో వాడటం దుర్మార్గమని మండిపడ్డారు. స్వామి వారి ఫొటోను ఒకరు తలకిందులుగా పట్టుకున్నారని.. ఇంకొకరు నిరసన అవ్వగానే టేబుల్‌పై పడేశారని విమర్శించారు. దేనికోసం డిమాండ్ చేస్తున్నారో వారికే తెలియని పరిస్థితి అంటూ మంత్రి వ్యాఖ్యానించారు. వికృత చేష్టలతో స్వామి వారిని అవమానించిన తీరు.. మనసును కలచివేసేలా ఉందన్నారు. దేవుడి పట్ల భయం - భక్తి లేకుండా ప్రవర్తిస్తున్నారని మంత్రి మండిపడ్డారు. పాలు లేకుండా నెయ్యి తయారు చేసిన తమ నాయకుడికి సన్మానం చేయాల్సింది పోయి.. నిందిస్తారా అంటూ వైసీపీ నేతలు మైండ్ లేకుండా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. 5 కోట్ల మంది ప్రజలకు జగన్, వైసీపీ నేతలు క్షమాపణలు చెప్పి తీరాలని మంత్రి గుమ్మడి సంధ్యారాణి డిమాండ్ చేశారు.

## తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారం

**సిట్ నివేదికపై అధ్యయనానికి ఏకసభ్య కమిషన్**

**ఎపి ప్రభుత్వం కీలక నిర్ణయం**

**అమరావతి, ఫిబ్రవరి 20 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** తిరుమల శ్రీవారి లడ్డూ కల్తీ వ్యవహారం రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఘటనపై ఇప్పటికే సిట్ దర్యాప్తు పూర్తయ్యి నివేదిక సమర్పించిన నేపథ్యంలో.. ఆ నివేదికను సమగ్రంగా అధ్యయనం చేయడానికి ప్రభుత్వం ఏకసభ్య కమిటీని ఏర్పాటు చేసింది. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం.. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి దినేశ్ కుమార్ అధ్యక్షతన ఈ ఏకసభ్య కమిటీని ఏపీ సర్కార్ నియమించింది. ఈ కమిటీ ప్రధాన బాధ్యత.. సిట్ నివేదికలో పేర్కొన్న అంశాలను పూర్తిగా పరిశీలించడం, దర్యాప్తులో బయటపడ్డ విషయాలను విశ్లేషించడం, అలాగే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు ఇవ్వడం. ప్రభుత్వం నిర్ణయించిన గడువు ప్రకారం, ఈ ఏకసభ్య కమిటీ 45 రోజుల్లోగా తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించాల్సి ఉంటుంది. సిట్ నివేదికలో ఉన్న అంశాలపై సమగ్ర అధ్యయనం చేసి, అవసరమైతే అదనపు వివరాలను సేకరించి.. బాధ్యులపై తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వానికి స్పష్టమైన సిఫార్సులు చేయనుంది. తిరుమలలో శ్రీవారి లడ్డూ కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి ప్రతీకగా భావిస్తారు. అలాంటి పవిత్ర ప్రసాదం విషయంలో కల్తీ ఆరోపణలు రావడం భక్తుల్లో ఆందోళన కలిగించింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని దర్యాప్తు పక్రియను వేగవంతం చేసింది. సిట్ ఇప్పటికే లడ్డూ తయారీ పక్రియ, ముడి సరుకుల సరఫరా, నాణ్యత నియంత్రణ వ్యవస్థ, సంబంధిత అధికారుల పాత్ర వంటి అంశాలపై విస్తృత విచారణ జరిపింది. ఆ నివేదిక ఆధారంగా ఇప్పుడు ఏకసభ్య కమిటీ మరింత సమగ్రంగా విశ్లేషణ చేయనుంది. ఈ కమిటీ నివేదిక ఆధారంగా ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

## వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు మృతి

**విశాఖపట్టణం, ఫిబ్రవరి 20 (నేటి మనదేశమ్ ప్రతినిధి):**రెండు వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు మృతి చెందారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి టోల్‌ప్లాజా వద్ద శుక్రవారం వేకువజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో చీపురుపల్లి మండలం చొక్కారపాలెం గ్రామానికి చెందిన బొల్లు పైడిరాజు మృతి చెందాడు. రొయ్య పిల్లలను తీసుకురావడం కోసం బొల్లు పైడిరాజు (35) సరకు రవాణా వాహనంలో కాకినాడ జిల్లా వేమవరం వెళ్లారు. అక్కడ సరకు ఎక్కించుకొని తిరుగుముఖం పట్టారు. శుక్రవారం వేకువజామున అనకాపల్లి జిల్లా నక్కపల్లి టోల్ ప్లాజా సమీపంలో వాహన టైర్లలో గాలిని చెక్ చేయడానికి ఆపారు. వాహన చోదకుడు పైడిరాజు గాలిని చెక్ చేస్తుండగా వెనక నుంచి వచ్చిన బొలేరో వాహనం ఢీ కొట్టింది. దీంతో అతడికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అంబులెన్సులో నక్కపల్లి ఆసుపత్రికి తీసుకువెళ్లగా, అక్కడి వైద్యులు మెరుగైన చికిత్స కోసం అనకాపల్లి ప్రాంతీయ ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఆసుపత్రికి అంబులెన్సులో తరలిస్తుండగా మార్గమధ్యంలో పైడిరాజు మృతి చెందాడు. మృతునికి భార్య, ఓ కుమార్తె,ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇకపోతే పోలవరం జిల్లా రాజవొమ్మంగి మండలం జడ్డంగి శివారున కారు బోల్తా పడిన ఘటనలో మహిళ మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొండపల్లికి చెందిన బీరబోయిన వరప్రసాద్, భార్య సీతారత్నం దంపతులు మరో ముగ్గురు కుటుంబ సభ్యులతో కలిసి కారులో గురువారం అన్నవరంలో జరిగిన వివాహ వేడుకకు వెళ్లారు. తిరిగి వస్తుండగా శుక్రవారం ఉదయం జడ్డంగి శివారున కారు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో సీతారత్నం (32) మృతిచెందగా మిగిలిన వారికి గాయాలయ్యాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. గాయపడిన వారు జడ్డంగి పీహెచ్‌సీలో చికిత్స పొందుతున్నారు.

## మండలిలలో దేవుడి ఫోటోల ప్రదర్శన

- వైకాపా తీరుపై అధికార కూటమి ఆగ్రహం
- ఛైర్మన్ పోడియం వద్ద వైసిపి సభ్యుల నిరసన
- వరుస వాయిదాల తరవాత మండలి సోమవారానికి వాయిదా

**అమరావతి, ఫిబ్రవరి 20 (నేటి మనదేశమ్ ప్రతినిధి):**దేవుడి అంశం శాసనమండలిని కుదిపేసింది. శ్రీ వేంకటేశ్వరస్వామి ఫొటోలతో వైసీపీ సభ్యులు సభలో నిరసనకు దిగడం తీవ్ర గందరగోళానికి దారి తీసింది. ఈ క్రమంలో సభ వాయిదా పడగా.. కాసేపటికి తిరిగి మొదలైంది. అయితే వైసీపీ క్షమాపణలు చెప్పాలని టీడీపీ డిమాండ్ చేయగా... తాము దేవుడిని అవమానించలేదంటూ వైసీపీ ఎమ్మెల్సీల ఆందోళనతో మరోమారు వాయిదా పడింది. శుక్రవారం ఉదయం వైసీపీ ఇచ్చిన వాయిదా తీర్మాలను ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజు తిరస్కరించడంతో.. ఆ పార్టీ ఎమ్మెల్సీలు స్పీకర్ పోడియంను చుట్టుముట్టి నిరసన చేపట్టారు. వేంకటేశ్వర స్వామి ఫొటోలతో ఆందోళనకు దిగారు. వైసీపీ తీరును మంత్రి పయ్యావుల కేశవ్ తప్పుబట్టారు. వైసీపీ సభ్యుల ఆందోళనతో సభ వాయిదా పడింది. తిరిగి కొద్దిసేపటికి సభ మొదలైనా.. మరోమారు కూటమి సభ్యులు ఆందోళనకు దిగారు. ఛైర్మన్ పోడియం వద్దకు వెళ్లి.. దేవుడిని అవమానించిన వైసీపీ సభ్యులు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దేవదేవుడిని వైసీపీ సభ్యులు అవమానించారంటూ కూటమి సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే.. దేవుడిని తాము అవమానించలేదంటూ వైసీపీ ఎమ్మెల్సీలు పోడియం వద్దకు వచ్చారు. దీంతో సభలో గందరగోళం నెలకొంది. వెంటనే మండలి సమావేశాన్ని ఛైర్మన్ సోమవారానికి వాయిదా వేశారు.

## పబ్జీ ఆడే జగన్‌కు క్రికెట్ గురించి ఏం తెలుసు

**హోంమంత్రి అనిత ఘాటు వ్యాఖ్యలు**

**అమరావతి, ఫిబ్రవరి 20 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఏపీ హోం మంత్రి అనిత అసెంబ్లీ లాబీలో మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. 'గణతంత్ర దినోత్సవం, స్వాతంత్య్ర దినోత్సవం నాడు జాతీయ జెండా ఎగరేయకుండా.. ప్యాలెస్‌లో పబ్జీ ఆడేవాళ్లకు క్రికెట్ మ్యాచ్ టీవీలో చూస్తే సరిపోతుందనే ఆలోచనలే వస్తాయి. భారత్ - పాకిస్థాన్ క్రికెట్ మ్యాచ్ అంటే ప్రతీ భారతీయుడు ఇండియా గెలవాలని కోరుకుంటాడు. టీమ్ ఇండియాను ప్రోత్సహించి, ఆ గెలుపులో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలనుకుంటారు. దేశ భక్తి, దేశం పట్ల గౌరవం ఉన్న ఎవరికైనా ఇది అర్థమవుతుంది. మంత్రి లోకేశ్ సొంత ఖర్చులతో మ్యాచ్ చూసేందుకు కొలొంబో వెళ్లారు. దేశాన్నే కించపరిచే జగన్‌కు దేశభక్తి గురించి చెప్పినా అర్థం కాదు' అని అనిత మండిపడ్డారు. ఆ రోజు ప్రజలంతా టీమ్‌ఇండియా గెలుపు చూస్తే.. వైకాపా వాళ్లు మాత్రమే లోకేశ్ విషయంలో తప్పులు చూశారని విమర్శించారు. ప్రజలు మాత్రం లోకేశ్‌లో దేశభక్తిని చూశారని పేర్కొన్నారు.

## నేటి మనదేశమ్ సంపాదకీయం

# ఎన్నికల ఫలితాలు పనితీరుకు గీటురాయి కాదు!

రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటి వరకు ప్రయోజనాత్మక నిర్ణయాలు ఇంకా తీసుకోలేదు. అయితే వరుస ఎన్నికల్లో గెలవడం వల్ల అధిష్టానం వద్ద మార్కులు కొట్టేశారు. మంత్రులంతా కలసి కాంగ్రెస్ అగ్రనేతలు ఖర్గే, రాహుల్‌ను కలిసి శహభాష్ అనిపించుకున్నారు. ఇలాగే పనిచేయండని కాంగ్రెస్ అగ్రనేతలు దీవించి పంపారు. ఇది మాత్రమే కాంగ్రెస్ విజయం కాదు. ఢిల్లీలో కూర్చున్న నేతలకు రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన లేదు. సిఎం రేవంత్ కూడా క్షేత్రస్థాయి సమస్యలపై ఇంకా దృష్టి సారించలేదు. ప్రధానంగా తాగు,సాగునీటి సమస్యలు, రైతుల నుంచి ధాన్యం సేకరణ, గిట్టుబాటు ధరలు అందించడం, నిరుద్యోగ సమస్యలు తీర్చడం వంటివన్నీ ప్రధానంగా వెన్నాడుతున్నాయి. క్షేత్రస్థాయిలో తెలంగాణలో అనేకానేక సమస్యలు వెన్నాడుతున్నాయి. కెసిఆర్ ప్రభుత్వం ఉన్న సమయంలో ఉన్న సమస్యలే ఇంకా ఉన్నాయి. అవేవీ పరిష్కారం కాలేదు. రేవంత్ సర్కార్‌పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో బలంగా వ్యాపించిన తరుణంలో మునిసిపల్ ఎన్నికలు జరిగాయి. అంతకు ముందు పంచాయితీ, ఇంకా అంతకుముందు రెండు ఉప ఎన్నికలు జరిగాయి. వీటన్నింటిలో కాంగ్రెస్ విజయం సాధించింది. ఇవన్నీ కూడా కాంగ్రెస్ పాలనకు గీటురాయి కాబోవు. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రభుత్వంపై కొంత కాలంగా విరుచుకుపడుతోంది. రేవంత్‌రెడ్డి సర్కార్ పనైపోయినట్టేనని ప్రచారం చేస్తోంది. ఆ పార్టీ నాయకులు అది నిజమని కూడా నమ్ముతున్నారు. ఈ ప్రచారానికి తోడు ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు దాటినందున ఇటీవలి వరుస ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అయితే బిఆర్‌ఎస్ అంచనాకు భిన్నంగా కాంగ్రెస్ పార్టీ మంచి ఫలితాలు సాధించింది. కేటీఆర్,హరీష్ రావులుకు ఈ ఫలితాలు ఓ రకంగా హెచ్చరిక లాంటివి. ఎందుకంటే గత పాలనలో తాము చేసిన పాపాలను పక్కన పెట్టి అదేపనిగా విమర్శలు చేస్తూ పోతే ప్రజలు ఆదరిస్తారని అనుకుంటున్నారు. ప్రజలు అన్ని విషయాలు తెలుసుకుంటున్నారు. ఏవరేమిటో గ్రహిస్తున్నారు. అయితే సిఎం రేవంత్ అందరినీ కలుపుకుని వరుస విజయాలను సాధిస్తున్నారు. కాంగ్రెస్ అంటేనే అసమ్మతి గుర్తుకు వస్తుంది. ఆ పార్టీలో ఎవరికి వారే ముఖ్యమంత్రి స్థాయి నాయకులమని భావిస్తారు. ఏక నాయకత్వాన్ని అంగీకరించరు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఇప్పటికీ తమ నేతగా అంగీకరించడం లేదు. కాంగ్రెస్ పార్టీలో ఆయన జూనియర్ అని పలువురు వ్యాఖ్యానిస్తూనే ఉన్నారు. కాంగ్రెస్‌లో సీనియర్లం అని భావిస్తున్న వాళ్లు రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని ఇప్పటికీ అంగీకరించడం లేదు. లాటరీ తగిలినట్టు రేవంత్‌రెడ్డికి ముఖ్యమంత్రి పదవి దక్కిందని బిఆర్‌ఎస్ చేస్తున్న ముఖ్యంగా కెటిఆర్ చేస్తున్న ఆరోపణఅలను వీరు కూడా భావిస్తున్నారు. కాంగ్రెస్ అధిష్టానం ఎవ్వరినీ నొప్పించకుండా వెళుతోంది. అందుకే కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉంది. అయితే, రేవంత్‌రెడ్డి మాత్రం వ్యూహాత్మకంగా పార్టీలో, ప్రభుత్వంలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటూ, అగ్ర నాయకకతంవ ముందు మార్కులు కొట్టేస్తున్నారు. సందర్భం వచ్చినపుడు తనకున్న పట్టు ఏమిటో నిరూపించుకుంటున్నారు. మునిసిపల్ ఎన్నికల్లో మంత్రులందరికీ జిల్లాల వారీగా బాధ్యతలు అప్పగించి సమన్వయం చేసుకొని సత్ఫలితాలను సాధించారు. దాదాపు అన్ని జిల్లాల్లోనూ మంచి ఫలితాలను సాధించేలా రేవంత్‌రెడ్డి వ్యూహ రచన చేశారు. తనకంటే ఎంతో మంది సీనియర్లున్న కాంగ్రెస్‌ను ఏక తాటిపై నడిపించడంలోనూ రేవంత్‌రెడ్డి కృతకృత్యులయ్యారు. కాంగ్రెస్ సీనియర్లు కూడా తన నాయకత్వాన్ని అంగీకరించక తప్పని పరిస్థితిని కల్పిస్తూ వస్తున్నారు. రాజకీయాల్లో పార్టీలకైనా, నాయకులకైనా ఎన్నికల ఫలితాలే గీటురాయి. మొన్న పంచాయతీ ఎన్నికలు, నిన్న మునిసిపల్ ఎన్నికల్లో 60 శాతంపైగా స్థానాలను కైవసం చేసుకోవడం ద్వారా తన నాయకత్వ విషయంలో ఎదురవుతున్న ఆటంకాలను ఆయన అధిగమిస్తూ వచ్చారు. ఈ ఫలితాలతో పాటు తెలంగాణలో చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలు ముఖ్యమంత్రిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతున్నట్టుగా ఉంది. తాజాగా కాంగ్రెస్ అగ్రనాయకత్వం కూడా రేవంత్ భుజం తట్టి ప్రోత్సహించింది. శహభాష్ అంటూ పొగిడింది. ఇలాగే నడవండి అంటూ అందరినీ కలిపి సూచించింది. అయితే ఇవొక్కటే రేపటి గెలుపునకు బాటలు వేయవు. గుణాతమక మార్పులు రావాలి. చిన్నచిన్న సమస్యలను కూడా పరిష్కరించడం లేదు. మంత్రులు వసూల్ రాజాలుగా మారారని పుంఖానుపుంఖానుగా ఆరోపణలు వస్తున్నాయి. పర్సంటేజీలకు అలవాటు పడ్డారని అంటున్నారు. ప్రభుత్వంలో సమన్వయం, జవాబుదారీతనం పెంపొందించాలి. అదే సమయంలో ప్రభుత్వంలో వివిధ స్థాయిల్లో అవినీతి పెచ్చరిల్లుతోంది. ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతిని తగ్గించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలి. మంత్రుల తీరు కూడా ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉంటోంది. ఈ అంశంపై కూడా ముఖ్యమంత్రి దృష్టి సారించాలి. ఉద్యోగుల్లో లంచావతారాలు పెరిగాయి. విద్యుత్ శాఖలో ఏకబిగిన ఓ 9మందిని సస్పెండ్ చేశారు. రోజుకోచోట్ ఎక్కడో ఒక ఉద్యోగి లంచం తీసుకుంటూ పట్టుబడుతున్నాడు. ఈ సమస్య పోవాలి. గంజాయి బ్యాచ్‌లను నిరోధించాలి. అయితే ఇల్లు అలకగానే పండుగ కాదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించినంత మాత్రాన సార్వత్రిక ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలు పునరావృతం అవుతాయని భావించడానికి లేదు. ఈ ఫలితాలు ప్రభుత్వంలో, పార్టీలో రేవంత్‌రెడ్డి స్థానం మరింత పటిష్ఠమవడానికి మాత్రమే ఉపయోగపడతాయి. సార్వత్రిక ఎన్నికలకు ఇంకో మూడేళ్ల వ్యవధి ఉంది. 2029లో జమిలి ఎన్నికలు వస్తాయని చెబుతున్నారు. అది నిజమైతే బీఆర్‌ఎస్‌కు మైనస్ అవుతుంది. వచ్చే మూడేళ్లలో ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోగలగాలి. అందుకు కార్యాచరణ అవసరం.

# యాదాద్రిలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

## మత్స్యావతార అలంకారంలో నారసింహుడు

**యాదగిరిగుట్ట,ఫిబ్రవరి20(ఆర్‌ఎన్‌ఎ):** మహిమాన్విత యాదగిరిగుట్టపై పంచ నారసింహుడిగా కొలువైన దేవ దేవుడి మత్స్యావతార అలంకార వైభవం భక్త జనులను అలరించింది. స్వామి వారి ప్రధానాలయం లక్ష్మీనరసింహస్వామి వారి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడోరోజు శుక్రవారం నిత్యపూజ కైంకర్యాల అనంతరం మూలమంత్ర, మూర్తి మంత్ర హోమాలను వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామివారిని అభిషేకించి మత్స్యావతారుడిగా అలంకరించి ఆస్థానం చేశారు. నాలుగు వేదాలు, పురాణాలు, ఉపనిషత్తులు, దివ్యప్రబంధ ప్రాశుర పఠనాలను కనుల పండువగా చేపట్టారు.దుష్ట శిక్షణ..శిష్ట రక్షణ



కోసం మహా విష్ణువు అవతార రూపాల్లో స్వామివారిని ఉత్సవాల్లో అలంకరించి సేవించడం ప్రత్యేకత అంటూ ప్రధానార్చకులు మత్స్యావతార విశిష్టతను వివరించారు. పట్టు వస్త్రాలు, బంగారు, వజ్రా భరణాలు, వివిధ రకాల పుష్పాలతో దివ్య మంగళకరంగా అలంకరించిన స్వామి వారిని కొలుస్తూ మంత్రోచ్ఛరణలు, మూలమంత్ర జప స్తోత్రాలు సాగుతుండగా గోవిందనామ స్మరణ మార్మోగింది.

ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భవాని శంకర్, అనువంశిక ధర్మకర్త బీ. నరసింహ మూర్తి, డీఈవో భాస్కర్ శర్మ, ప్రధాన అర్చకులు కాండూరి వెంకటాచార్యులు, భట్టర్ సురేంద్రాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# హిందూపురంలో బాలయ్యకు నివాసం

## కొత్త ఇంటి నిర్మాణానికి భార్యతో కలసి శంకుస్థాపన



**హిందూపురం,ఫిబ్రవరి20(ఆర్‌ఎన్‌ఎ):** హిందూపురం శాసనసభ్యులు, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ సొంతింటి కల నెరవేర్చుకుంటున్నారు. శుక్రవారం సతీమణి వసుంధర దేవితో కలిసి ఎమ్మెల్యే బాలకృష్ణ సొంతింటి నిర్మాణం కోసం భూమి పూజ నిర్వహించారు. హిందూపురంలో హ్యాట్రిక్ విజయంతో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నందమూరి బాలకృష్ణ ఇన్ని రోజులు ఇక్కడ అద్దె ఇంట్లోనే ఉంటున్నారు. ఎట్టకేలకు ఎమ్మెల్యే బాలకృష్ణ హిందూపురంలో ఓ ఇంటి వాడవుతున్నారు. 2014, 2019, 2024 ఎన్నికల్లో వరుసగా గెలిచిన ఎమ్మెల్యే బాలకృష్ణ.. నియోజకవర్గ పర్యటనకు హైదరాబాద్ నుంచి వచ్చి వెళుతుంటారు. అయినా నియోజకవర్గ ప్రజలు కానీ, కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యే బాలకృష్ణ ఎప్పుడు హిందూపురం వచ్చిన అంతే ఉత్సాహంతో ఉంటున్నారు. ఇటీవల ప్రతిపక్ష నాయకులు ఎమ్మెల్యే బాలకృష్ణపై సంచలన ఆరోపణ చేశారు. హైదరాబాదులో ఉండే బాలకృష్ణ, హిందూ పురంలో పరిపాలిస్తున్నా రంటూ విమర్శించారు. వారు చేసిన కామెంట్స్ హిందూపురంలో ప్రకంపనలు పుట్టించాయి. ప్రత్యర్థులకు హిందూపురంలో తాను స్థానికుడిని కాదు అని చేస్తున్న వ్యాఖ్యలకు.. అవకాశం ఇవ్వకూడదని ఎమ్మెల్యే బాలకృష్ణ నిర్ణయించుకున్నారు. దీంతో హిందూపురం పట్టణంలో సొంతింటి నిర్మాణానికి సిద్ధమయ్యారు. హిందూపురం సమీపంలోని వన్నమ్మ కాలనీలో సర్వే నెంబర్ 445లో 81 సెంట్ల భూమిని ఎమ్మెల్యే బాలకృష్ణ కొనుగోలు చేశారు. ఆ స్థలంలో మూడంతస్తుల భవనంతో పాటు.. స్విమ్మింగ్ పూల్, ఆహ్లాదకరమైన ఉద్యానవనం, ఇతర సౌకర్యాలతో ఇంటి నిర్మాణం చేపడుతున్నట్లు సమాచారం. తమ అభిమాన నటుడు, హ్యాట్రిక్ విక్టరీ కొట్టిన ఎమ్మెల్యే బాలకృష్ణ కొత్త ఇల్లు ఎలా ఉంటుందో అని హిందూపురంలో ప్రతి ఒక్కరు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# తిరుమలకు నెయ్యి సరఫరాపై వైసిపి వాయిదా తీర్మానం

## చర్చ జరిగితేనే నిజాలు తెలుస్తాయన్న విపక్షనేత బొత్స

**అమరావతి,ఫిబ్రవరి20(ఆర్‌ఎన్‌ఎ):** మండలిలో వైఎస్సార్‌సీపీ వాయిదా తీర్మానం ప్రవేశపెట్టింది. తిరుపతి లడ్డూ ప్రసాద అంశం, హెరిటేజ్ సంస్థకి అనుబంధంగా ఉన్న ఇందాపూర్ డెయిరీ, టీటీడీకి నెయ్యి సరఫరా చేయడంపై సభలో చర్చించాలని కోరుతూ వాయిదా తీర్మానం చేశారు. శాసనమండలికి ర్యాలీ వచ్చిన వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు.. భోలే బాబా.. చంద్రబాబా.. చంద్రబాబా.. ఆలీబాబా అంటూ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు నినాదాలు చేశారు. ఇందాపూర్, హెరిటేజ్ లింకులపై చర్చించాలని వైఎస్సార్‌సీపీ డిమాండ్ చేసింది. శ్రీవారి లడ్డూపై చంద్రబాబు నిందలు మోపారని శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. దేవదేవుడి ధనాన్ని లూటీ చేయడానికి ప్రయత్నిస్తున్నారు. బాబు ప్రభుత్వం పెట్టిన డొల్ల బ్జడెట్‌పై చర్చ జరగాలని ఆయన డిమాండ్ చేశారు.

# మండలిలో వైసిపి మహాపచారం

- చెప్పులు, షూస్ వేసుకుని దేవుడి ఫొటోల ప్రదర్శన
- మండలి ఛైర్మన్ ఛాంబర్ ముందు కూటమి నేతల నిరసన

**అమరావతి,ఫిబ్రవరి20(ఆర్‌ఎన్‌ఎ):** ఏపీ శాసనమండలిలో వైకాపా సభ్యులు చెప్పులు, బూట్లు వేసుకుని దేవుడి ఫొటోలను ప్రదర్శించడాన్ని కూటమి సభ్యులు తీవ్రంగా ఖండించారు. ఛైర్మన్ ఛాంబర్ వద్ద మంత్రి లోకేశ్ నేతృత్వంలో ఎన్డీఏ సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. వైకాపా చేసిన మహాపచారంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్, అనిత, గుమ్మడి సంధ్యారాణి, సవిత, గొట్టిపాటి రవి, రామానాయుడు, కొల్లు రవీంద్ర, కూటమి ఎమ్మెల్సీలు నిరసనలో పాల్గొన్నారు. హిందు మతాన్ని అవమానించారని ఛైర్మన్‌కు మంత్రులు తెలిపారు. ఇలాంటి చర్యను ఛైర్మన్ ఎలా అంగీకరిస్తారని నిలదీశారు. వైకాపా చేసింది తప్పేనని మండలి ఛైర్మన్ మోషేన్ రాజు స్పష్టం చేశారు. వైకాపా సభ్యులను పిలిచి మాట్లాడతానని ఛైర్మన్ తెలిపారు. బహిరంగ క్షమాపణలు చెప్పించి లెంపలేసుకునేలా చేయాలని కూటమి సభ్యులు డిమాండ్ చేశారు. చట్టసభ సాక్షిగా వైకాపా సభ్యులు హిందువుల మనోభావాలు దెబ్బతీశారని శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ధ్వజమెత్తారు. హిందూ మతాన్ని రెచ్చగొట్టేలా వైకాపా ప్రవర్తించిందని మండిపడ్డారు. హద్దులు దాటి ప్రవర్తించి దేవదేవుడు పట్ల మహాపచారానికి పాల్పడ్డారని విమర్శించారు. ప్రతిపక్ష ఎమ్మెల్సీలు ప్రవర్తించిన తీరు ఎంతో కలచివేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవుడిని రాజకీయాల్లోకి లాగటం తగదన్నారు. సంయమనం పాటించే కొద్దీ రెచ్చగొడుతున్నారని.. హిందువుల పట్ల వైకాపా విధానం ఇదేనా అని నిలదీశారు. వెంకటేశ్వర స్వామి పట్ల తమ పార్టీ విధానం ఇదేనని జగన్ చెప్తున్నారా..? అని ప్రశ్నించారు. హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పేవరకు విషయాన్ని వదిలిపెట్టమని హెచ్చరించారు. జగన్ డైరెక్షన్‌లోనే వైకాపా ఎమ్మెల్సీలు స్వామి వారిని తీవ్రంగా అవమానించారని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మండిపడ్డారు. జనసేన ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తోందన్నారు. వెంకటేశ్వరస్వామి చిత్ర పటాన్ని నిర్లక్ష్యంగా విసిరేయడం తేలిగ్గా తీసుకునే విషయం కాదని ధ్వజమెత్తారు. జాతి క్షమించరాని నేరానికి వైకాపా సభ్యులు, జగన్ పాల్పడ్డారని భాజపా ఎమ్మెల్సీ సోము వీర్రాజు దుయ్యబట్టారు. సభ వాయిదా పడగానే వెంకటేశ్వరస్వామి చిత్రపటాలను ప్లకార్డులతో పాటు విసిరేసి వెళ్లారని ఆయన ఆరోపించారు. భారతజాతికి జగన్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. వెంకటేశ్వరస్వామి అంటే ఇంత చులకన భావమేంటని మండిపడ్డారు.

# తొందరేమీ లేదు..అన్నింటికీ మూల్యం తప్పదు

## తన ఇంటిపై దాడిని తీవ్రంగా ఖండించిన అంబటి

**గుంటూరు,ఫిబ్రవరి20(ఆర్‌ఎన్‌ఎ):** తొందరేమీ లేదు.. అన్నింటికి మూల్యం చెల్లించుకునే సమయం వస్తుందని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పర్మిషన్ తీసుకునే నల్లపాడు వెంకటేశ్వరస్వామి గుడికి వెళ్లాను. టీడీపీ నేతలు కర్రలు, రాడ్లు తీసుకుని నా కారు మీదకు వచ్చారు. టీడీపీ నేతలు కట్టిన ఫ్లెక్సీని చించలేదు. ఇది మంచి సాంప్రదాయం కాదని చెప్పా. గూండాలు 4 గంటల పాటు బీభత్సం సృష్టిస్తే పోలీసులు ఏం చేశారని అంటూ ఆయన ప్రశ్నించారు. పోలీసులు, గూండాలు ఏకమై దారుణంగా ఇంటిపై దాడి చేశారు. ఆ మాట అనడాన్ని నా అంతరాత్మ ఒప్పుకోలేదు.. నేను బాధపడ్డాను. టీడీపీ నేతలు తిడుతున్నారనే ఉద్దేశంతో మాట అన్నాను. బ్యాచ్‌లుగా బ్యాచ్‌లుగా నా ఇంటిపై దాడి చేశారు. ఇంట్లో నా పిల్లలు, నా మనవళ్లు ఉన్నారు. పోలీసులు సాక్షిగానే నా ఇంటి మీద దాడి చేశారు. నాలుగు గంటల పాటు నా ఇంటి మీద కరాళ నృత్యం చేశారు. పోలీసులు రక్షణ కల్పించలేక పారిపోండి అన్నారు. ఇదిలావుంటే అక్రమ కేసులో అరెస్ట్ అయ్యి.. బుధవారం బెయిల్‌పై విడుదలైన అంబటి రాంబాబు తాడేపల్లిలోని వైఎస్ జగన్ నివాసానికి వెళ్లి ఆయనను కలిశారు. తనపై టీడీపీ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు, టీడీపీ రౌడీ మూకలు తన ఇంటిని ధ్వంసం చేసిన తీరు, హత్యాయత్నం, పోలీసుల నిర్లిప్త వైఖరి, కొంతమంది పోలీసు అధికారుల అత్యుత్సాహం వంటి అంశాలను వైఎస్ జగన్‌కు వివరించారు. తప్పుడు కేసులపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, చట్టపరంగా ఎదుర్కొందామని వైఎస్ జగన్ భరోసా ఇచ్చారు. అధికార పార్టీకి ఒత్తాసు పలుకుతూ వ్యవహరిస్తున్న కొంతమంది పోలీసు అధికారుల తీరును జగన్ తీవ్రంగా తప్పుబట్టారు. ప్రజల పక్షాన, ప్రజల తరుపున చేస్తున్న పోరాటంలో ఎదురయ్యే ఆటంకాలు, వేధింపులు ధీటుగా ఎదుర్కొని ప్రజలకు అండగా నిలుద్దామని, పార్టీ నాయకులు, క్యాడర్ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ భేటీలో అంబటితో పాటు ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్, మాజీ ఎంపీ నందిగం సురేష్, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, ఎన్టీఆర్ జిల్లా పార్టీ అధ్యక్షుడు దేవినేని అవినాష్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు.

# బ్రిటన్‌లో ఎప్‌స్టీన్ సెక్స్ రాకెట్‌పై తీవ్ర దుమారం

## మాజీ యువరాజు ఆండ్రూ సమక్షంలోనే బాలికకు కరెంట్ షాక్

**లండన్,ఫిబ్రవరి20(ఆర్‌ఎన్‌ఎ):** ఎప్‌స్టీన్ సెక్స్ రాకెట్ బ్రిటన్‌లో తీవ్ర దుమారం రేపుతోంది. ఈ వ్యవహారంలో ఆ దేశ రాజ కుటుంబానికి చెందిన మాజీ యువరాజు ఆండ్రూ మౌంట్‌బాటెన్- విండ్సర్‌ను పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఆయన గురించి మరిన్ని ఆరోపణలు బయటకు వచ్చాయి. బ్రిటన్ మీడియా కథనాల ప్రకారం.. ఆరు నుంచి ఎనిమిది సంవత్సరాల వయసున్న ఓ బాలికకు సెక్స్ రాకెట్ నేరస్థుడు ఎప్‌స్టీన్ ఎలక్ట్రిక్ షాక్ ఇచ్చి హింసించాడని, అప్పుడు ఆండ్రూ అక్కడే ఉన్నాడని ఆ కథనాలు పేర్కొన్నాయి. ఆ బాలికను టేబుల్‌పై బంధించి ఈ అరాచకానికి పాల్పడ్డారని ఓ గుర్తుతెలియని వ్యక్తి సమాచారమిచ్చారు. ఈ ఆరోపణలు ఎఫ్‌బీఐ పత్రాల్లో ఉన్నాయి. ఈ ఘటన బ్రిటన్‌లోని ఫ్రాగ్మోర్ కాటేజ్‌లో జరిగిందని ఆ కథనాలు వెల్లడించాయి. అయితే ఆండ్రూ మాత్రం తనపై వచ్చిన ఈ ఆరోపణలను ఎప్పటికప్పుడు ఖండించారు. 1994 నుంచి 1996 మధ్యలో హ్యూమన్ ట్రాఫికింగ్, మైనర్ బాలికపై లైంగిక వేధింపుల ఆరోపణల గురించి అవగాహన ఉందని సర్రే పోలీసులు వెల్లడించారు. అయితే దానిపై తమకు ఎలాంటి ఫిర్యాదు రాలేదని చెప్పారు. తమ వద్ద ఉన్న సమాచారం ప్రకారం.. ఈ రెండు ఘటనలకు సంబంధం లేదని పేర్కొన్నారు. అయితే ప్రస్తుత ఆరోపణలకు సంబంధించి ఎవరివద్ద అయినా సమాచారం ఉంటే తమకు రిపోర్ట్ చేయాలని కోరారు. కాగా.. అమెరికాలో లైంగిక నేరాలకు పాల్పడిన జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో సంబంధాలు పెట్టుకోవడమే కాకుండా.. అధికార దుర్వినియోగానికి పాల్పడిన ఆరోపణలపై ఆండ్రూను గురువారం పోలీసులు అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. కొన్ని గంటలు విచారించిన అనంతరం ఆయన విడుదలయ్యారు. అయితే ప్రస్తుతానికి ఆయనపై ఎలాంటి అభియోగాలు మోపలేదు.

# డ్రగ్స్ తరలిస్తున్న ముగ్గురి అరెస్ట్

**సంగారెడ్డి,ఫిబ్రవరి20(ఆర్‌ఎన్‌ఎ):** సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రగ్స్ తరలిస్తున్న ముగ్గురిని ఎస్‌వోటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. డ్రగ్స్ తరలిస్తున్నారనే సమాచారం మేరకు మాదాపూర్ ఎస్‌వోటీ పోలీసులు అమీన్‌పూర్‌లోని ఓ మార్బుల్ షాపుపై దాడి చేశారు. నిందితుల వద్ద అక్రమంగా నిల్వవున్న 2.7 కిలోల డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి డ్రగ్స్ పెడలర్స్ తో పాటు డ్రగ్స్‌ను అమీన్ పూర్ పోలీసులకు అప్పగించారు. రాజస్థాన్‌కు చెందిన మరొక వ్యక్తి పరారీలో ఉన్నాడని నిందితుడిని త్వరలో పట్టుకుంటామన్నారు. ఎవరైనా డ్రగ్స్ కొనుగోలు చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.

# రాజ్యసభలో తెలంగాణ బిల్లు ఆమోదం పొందిన రోజు


## ఎక్స్ వేదికగా హరీష్ రావు పోస్ట్

**హైదరాబాద్,ఫిబ్రవరి20(ఆర్‌ఎన్‌ఎ):** రాజ్యసభలో తెలంగాణ బిల్లు ఆమోదం పొంది నేటికి 12 ఏళ్ల అవుతోంది. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి హరీశ్ రావు ఎక్స్ అకౌంట్‌లో ఓ ట్వీట్ చేశారు. బిల్ ఈజ్ పాస్డ్ అన్న టైటిల్‌తో ఓ ట్వీట్ చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన క్రమాన్ని తన పోస్టులో ఆయన వెల్లడించారు. 2014, ఫిబ్రవరి 20వ తేదీన తెలంగాణ బిల్లుకు రాజ్యసభలో ఆమోదం దక్కినట్లు చెప్పారు. శాంతియుతంగా సాగిన స్వరాష్ట్ర ఉద్యమానికి సంకేత సూచకంగా బిల్లు పాసైనట్లు హరీశ్ రావు తన పోస్టులో పేర్కొన్నారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైనట్లు చెప్పారు. కేసీఆర్‌తో కలిసి విక్టరీ సంకేతం చేస్తున్న ఫోటోను తన ఎక్స్ అకౌంట్‌లో పోస్టు చేశారు. కొన్ని దశాబ్దాల త్యాగం, పోరాటం, ఆత్మగౌరవం.. చివరకు కొత్త రాష్ట్రాన్ని ఏర్పాటు చేసినట్లు హరీశ్ తన ఎక్స్‌లో తెలిపారు. జై తెలంగాణ, జై కేసీఆర్ అన్నారు.

# ట్రంప్ నిర్ణయాలపై విమర్శలు

## ఇండో అమెరికన్లలో తీవ్ర అసంతృప్తి

**వాషింగ్టన్,ఫిబ్రవరి20(ఆర్‌ఎన్‌ఎ):** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలపై ఇండో-అమెరికన్లు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ట్రంప్ తీసుకుంటున్న చర్యలు మింగుడు పడడం లేదు. ఇప్పటికే అమెరికాలో ఆ దేశస్తులు రోడ్డెకకి నిరసనలు తెలిపారు. రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత భారత్‌తో ద్వైపాక్షిక సంబంధాలను నిర్వహిస్తున్న తీరును 55 శాతం మంది వ్యతిరేకిస్తున్నారు. కార్నెగి ఎండోమెంట్ ఫర్ ఇంటర్నేషనల్ పీస్ విడుదల చేసిన '2026 ఇండియన్ అమెరికన్ ఆటిట్యూడ్ సర్వే'లో ఈ విషయం వెల్లడైంది.యూగవ్ భాగస్వామ్యంతో నవంబర్ 25, 2025 నుంచి జనవరి 6, 2026 మధ్యలో




ఈ సర్వే జరిగింది. ఇందులో వెయ్యి మంది ఇండియన్ అమెరికన్లు పాల్గొన్నారు. భారత్‌తో ద్వైపాక్షిక సంబంధాల విషయంలో ట్రంప్ విధానాలను 55 శాతం మంది వ్యతిరేకించారు. వాణిజ్యం, వ్యూహాత్మక సహకారంలో నెలకొన్న విభేదాలు క్వాడ్ కూటమని, ఇండో-పసిఫిక్ లక్ష్యాలను దెబ్బతీశాయని వారు పేర్కొన్నారు. 25 శాతం మంది మాత్రం ఎలాంటి అభిప్రాయాన్ని వ్యక్తంచేయలేదు. మరో 20 శాతం మంది ఆమోదించడం గమనార్హం. మాజీ అధ్యక్షుడు జోబైడెన్‌కు ఈ ఆమోదరేటు 48 శాతంగా ఉండటం గమనార్హం.

# యూకలిప్టస్ నూనెతో ప్రయోజనాలు బోలెడు

## దగ్గు త్వరగా తగ్గుతుంది. ఇంకా..



యూకలిప్టస్ ఒక మొక్క, దాని ఔషధ లక్షణాలకు పేరుగాంచింది. ఇది చాలాకాలంగా ఆయుర్వేద మోనోలేయర్‌గా ఉపయోగించబడింది. ఆస్ట్రేలియా కు చెందిన యూకలిప్టస్ ఈ రోజు చాలా చోట్ల కనిపి స్తుంది. కేరళ, వయనాడ్ , ఇడుక్కి శీతాకా లాలలో యూకలిప్టస్ చెట్లు పుష్కలంగా ఉన్నాయి. దక్షిణ భారతదేశంలో కూడా నీలగిరి మరియు కర్ణాటకలో అనేక యూకలిప్టస్ చెట్లు పెరుగుతున్నాయి.

యూకలిప్టస్ ఆయిల్, అనేక వ్యాధులకు ఉపయోగ పడుతుంది, చెట్టు యొక్క ఓవల్ ఆకారపు ఆకుల నుండి సేకరించబడుతుంది. ఆకు పరిమాణం ,ఆకారం జాతులు మరియు వయస్సు ప్రకారం మారుతుంది. ముఖ్యమైన నూనె తీసుకోవడానికి ఆకులను ఎండబెట్టి చూర్ణం చేస్తారు. నూనె తీసిన తరువాత, దానిని మందుగా ఉపయోగించే ముందు కరిగించాలి. యూకలిప్టస్ ఆయిల్ యొక్క అనేక ఔషధ లక్షణాలతో ఇవి కొన్ని ప్రయోజనాలు.

**దగ్గు నుండి ఉపశమనం పొందుతుంది**

సాంప్రదాయకంగా, యూకలిప్టస్ లేపనం దగ్గు నుండి ఉపశమనం పొందటానికి ఉపయోగించ బడింది. నేడు, యూకలిప్టస్ ఆయిల్ అనేక తీవ్రమైన దగ్గు మందులలో వారి క్రియాశీల పదార్థాలలో ఒకటి. ఉదాహరణకు, విక్స్. ఇందులో 1.2 శాతం యూకలిప్టస్ ఆయిల్, దగ్గు ఇతర పదార్థాలు ఉన్నాయి. జలుబు లేదా ఫ్లూకు కారణమ య్యే దగ్గు లక్షణాలను తొలగించడానికి మీరు మీ ఛాతీ మరియు గొంతుపై యూకలిప్టిక్ లేపనం కూడా వేయవచ్చు.

**ఛాతీలోని శ్లేష్మం కదులుతుంది**

చలి లేదా చలి లేకుండా కూడా మీరు మీ శరీరంలోని శ్లేష్మ పొరను ఉంచవచ్చు. యూకలిప్టస్ ఆయిల్ దగ్గు చికిత్సకు సహాయపడటమే కాకుండా, మీ ఛాతీ నుండి శ్లేష్మం నుండి ఉపశమనం పొంద డంలో సహాయపడుతుంది. యూకలిప్టస్ లేపనంతో ఆవిరిని పీల్చడం శ్లేష్మ పొరలను విడుదల చేయడా నికి సహాయపడుతుంది. అదే ప్రభావాన్ని పొంద డానికి యూకలిప్టస్ నూనెను ఛాతీకి వర్తించవచ్చు.

**గాయాలను క్రిమిసంహారక చేయడానికి**

గాయాలకు చికిత్స చేయడానికి, సంక్రమణను నివారించడానికి యూకలిప్టస్ ఆకులను ఉపయోగి స్తారు. పలుచన లేపనం చర్మం మంటతో పోరాడటానికి, వైద్యంను ప్రోత్సహించడానికి ఉపయోగపడుతుంది. మీరు యూకలిప్టస్ ఆయిల్ కలిగి ఉన్న క్రీములు లేదా లేపనాలను ఉపయోగిం చవచ్చు. మీరు చిన్న కాలిన గాయాలకు లేదా చిన్న గాయాలను ఆరబెట్టడానికి కూడా యూకలిప్టిక్ లేపనం వర్తించవచ్చు.

**విశ్రాంతి శ్వాస**

యూకలిప్టస్ నూనెతో ఆవిరిని పీల్చడం వల్ల ఆస్తమా మరియు సైనసిటిస్ వంటి శ్వాస పరిస్థితులు మెరుగుపడతాయి. ఈ చర్య శ్లేష్మం తగ్గించడమే కాకుండా శ్వాస తీసుకోవడంలో సహాయపడుతుంది. యూకలిప్టస్ ఉబ్బసం లక్షణాలను నివారించడంలో కూడా సహాయపడుతుంది. కానీ మరోవైపు, యూకలిప్టస్‌కు అలెర్జీ ఉన్నవారు వారి ఉబ్బసం గురించి ఆందోళన చెందుతారు.

**చలిని చల్లార్చుతుంది**

యూకలిప్టస్ యొక్క శోథ నిరోధక లక్షణాలు హెర్పెస్ యొక్క లక్షణాలను తగ్గిస్తాయి. జలుబుకు ఔషధంగా యూకలిప్టస్ నూనెను పూయడం వైద్యం ప్రక్రియను వేగవంతం చేస్తుంది. జలుబు నివారణకు యూకలిప్టస్‌తో తయారుచేసిన బామ్స్ మరియు లేపనాలు కొనుగోలు చేయవచ్చు.

**దుర్వాసనకు వ్యతిరేకంగా**

దుర్వాసనకు వ్యతిరేకంగా పుదీనా మాత్రమే ఉపశమనం కలిగించదు. యాంటీ బాక్టీరియల్ లక్షణాల కారణంగా, యూకలిప్టస్ ఆయిల్ నోటి వాసనకు కారణమయ్యే సూక్ష్మక్రిములతో పోరాడ టానికి కూడా ఉపయోగపడుతుంది. కొన్ని మౌత్‌వాష్‌లు, టూత్‌పేస్టులు యూకలిప్టస్‌ను క్రియా శీల పదార్థంగా కలిగి ఉంటాయి. యూకలిప్టస్ ఉత్పత్తులు దంత క్షయానికి కారణమయ్యే బ్యాక్టీరి యాతో పోరాడటానికి కూడా సహాయపడతాయి.

**కీళ్ల నొప్పులను తగ్గిస్తుంది**

యూకలిప్టస్ ఆయిల్ కీళ్ల నొప్పులను తగ్గిస్తుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. యూకలిప్టస్ లేపనం ఆస్టియో ఆర్థరైటిస్ , రుమటాయిడ్ ఆర్థరైటిస్ వంటి పరిస్థితుల నుండి నొప్పిని తగ్గించడానికి ఉపయో గించే మందులు, లేపనాలను కలిగి ఉంటుంది. యూకలిప్టస్ ఆయిల్ అనేక పరిస్థితులతో సంబంధం ఉన్న నొప్పి, వాపును తగ్గించడంలో సహాయప డుతుంది. ఇది వెన్నునొప్పి ఉన్నవారికి లేదా కీళ్ల లేదా కండరాల గాయాల నుండి ఉపశమనానికి సహాయపడుతుంది.

**కట్టలను దూరంగా లాగడం**

మరో ఆసక్తికరమైన ఉపయోగం ఏమిటంటే, యూకలిప్టస్ లేపనం కట్టలను వదిలించుకోవడానికి ఉపయోగపడుతుంది. దోమలను మాత్రమే కాకుండా ఇతర దోమ కాటును కూడా దూరంగా ఉంచడం ప్రయోజనకరం.

ఇవన్నీ మన ఆరోగ్యానికి ప్రమాద కరం. వ్యాధికి వ్యతిరేకంగా ఉత్తమమైన నివారణ వారి కాటును తొలగించడం. కట్టలను వదిలించు కోవడానికి ఒకటి లేదా రెండు చుక్కల యూకలిప్టస్ దిండు, మంచం మీద చల్లుకోండి. అలాగే, మంచం, దిండు కవర్ కడిగిన తరువాత, కొన్ని చుక్కల యూకలిప్టస్ నూనెను నీటిలో పోసి ఎండలో ఆరబెట్టండి.

# రోజూ బెల్లం తినడం ఆరోగ్యానికి మంచిదేనా? ఎలాంటి సమస్యలు వస్తాయ్?



బెల్లం అంటే చాలామందికి ఇష్టం. బెల్లంతో చేసిన వంటకాలనే కాదు, ఉత్తి బెల్లాన్ని కొరుక్కుని తినేం దుకు చాలామంది ఇష్టపడతారు. ఆరోగ్యమానికి మేలు చేస్తుందనే ఉద్దేశంతో చాలామంది దీన్ని రోజుకు రెండు మూడుసార్లు తింటుంటారు. మరి, రోజూ బెల్లం తినడం ఆరోగ్యానికి మంచిదేనా? దీని వల్ల శరీరానికి జరిగే మేలు ఏమిటీ? అతిగా తినడం వల్ల వచ్చే సమస్యలు ఏమిటీ? తదితర వివరాలను ఇప్పుడు చూద్దాం.

**బెల్లం మంచిదే, కానీ..:** బెల్లంలో ఐరన్, పొటాషియం, ప్రోటీన్ వంటి పోషకాలు ఉన్నమాట వాస్తవమే. అవి శరీరానికి మేలు చేస్తాయి. ఏదైనా సరే అతిగా తింటే అనార్థమే. ఆ సూత్రం బెల్లంకు కూడా వర్తిస్తుంది. ముఖ్యంగా డయబెటీస్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు తప్పకుండా బెల్లానికి దూరంగా ఉండాలి. ఇది రక్తంలోని ట్రైగ్లిజర్కెడ్స్‌ను పెంచే ప్రమాదం ఉంది.

**శరీరంలో బ్లడ్ సుగర్ లెవల్ పెంచేస్తుంది:** స్వీట్స్ లేదా చక్కరెకు ప్రత్యామ్నంగా బెల్లం వాడొచ్చని చాలామంది భావిస్తారు. బెల్లం వల్ల మధుమేహం రాదని కూడా అనుకుంటారు. కానీ, అది అపోహ మాత్రమే. బెల్లం వల్ల మధుమేహం వచ్చే అవకాశం ఉంది. ప్రతి 100 గ్రాముల బెల్లంలో 10-15 గ్రామాలు ఫ్రక్టోజ్ ఉంటుంది. దీన్ని రోజు తింటే.. బ్లడ్ సుగర్ స్థాయిలు పెరిగిపోతాయి. కాబట్టి, డయబెటీస్ ఉన్నా.. లేకున్నా బెల్లానికి దూరంగా ఉండండి.

**పరాన్నజీవులతో ప్రమాదం:** బెల్లాన్ని కూడా చెరకుతోనే తయారు చేస్తారు. అయితే, చక్కెర తయారీలో పాటించే శుభ్రత బెల్లం తయారీలో ఉండదు. అపరిశుభ్ర పరిసరాల్లో బెల్లాన్ని తయారు చేస్తారు. అందువల్లా కంటికి కనిపించని సూక్ష్మజీ వులు, పరాన్నజీవులు ఉంటాయి. బెల్లం ఎక్కువగా తిన్నట్లయితే.. అవి శరీరంలోకి చేరి ఇన్ఫెక్షన్లను కలిగిస్తాయి. బెల్లం కొనేప్పుడు.. కాస్త శుభ్రంగా కనిపించే వాటిని ఎంచుకోవడం మేలు. బెల్లం అతిగా తినడం వల్ల ఫుడ్ అలర్జీలు కూడా రావచ్చు. కడుపు నొప్పి, జలుపు, దగ్గు, వికారం, తలనొప్పి, వాంతులు తదితర సమస్యలు రావచ్చు.

**బరువు పెరుగుతారు:** బెల్లం అతిగా తినడం వల్ల బరువు పెరిగే అవకాశాలున్నాయి. ఫుడ్ డైట్ తీసుకొనేవారు కొద్దిగా బెల్లం తీసుకోవడం వల్ల సమస్య ఏమీ ఉండదని చెబుతారు. అయితే, మోతాదుకు మించి తీసుకుంటేనే అసలు సమస్య మొదలవుతుంది. బెల్లంలో ఫ్రక్టోజ్, గ్లూకోజ్‌లతోపాటు కొవ్వులు, ప్రోటీన్లు కూడా ఉంటాయి. వంద గ్రాముల బెల్లంలో సుమారు 383 కెలోరీలు ఉంటాయి.

**మలబద్ధకం రావచ్చు:** బెల్లం తింటే శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. జీర్ణవ్యవస్థను ఇది బలోపేతం చేస్తుంది. కానీ, అదేపనిగా తిన్నట్లయితే జీర్ణక్రియ అదుపుతప్పి మలబద్ధకానికి దారితీస్తుంది. కాబట్టి.. బెల్లం మోతాదు మించి తినకుండా. శరీరానికి ఎంత మేరకు అవసరమో అంతే తినండి.

# దుండిగల్ మున్సిపల్ కార్యాలయంలో ఏసిబి సోదాలు

## రికార్డులు, లావాదేవీలపై అధికారుల తనిఖీలు

**మేడ్చల్,ఫిబ్రవరి20(ఆర్ఎన్ఎ):** మేడ్చల్ - మల్కాజ్‌గిరి జిల్లాలోని దుండిగల్‌లోని మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు గురువారం సోదాలు నిర్వహించారు. పరిపాలనా రికార్డులు, ఆర్థిక లావాదేవీలు, హాజరు రిజిస్టర్లు, పెండింగ్ దరఖాస్తుల వ్యవహారంపై విచారణ చేపట్టారు. మున్సిపల్ కార్యాలయం మొత్తం పనితీరుపై ఆడిట్, టెక్నికల్ విభాగంతో సహ సంబంధిత విభాగాలు సహాయం తీసుకున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో మున్సిపల్ కార్యాలయంలో అవకతవకలు జరిగినట్లు గుర్తించారు. టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్లపై లంచాల ఆరోపణలు వెల్లువెత్తాయి. టౌన్ ఎ÷-లానింగ్ సూపర్‌వైజర్ లంచం తీసుకున్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. వాట్సాప్ చాట్‌లో ఈ వ్యవహారం బయటపడింది. సూపర్‌వైజర్ భర్త కంపెనీకి అనధికారికంగా నిధులు మళ్లించినట్లు గుర్తించారు. సోదాలు జరిగే సమయంలో ఒక అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్, ఐదుగురు అవుట్‌సోర్సింగ్ సిబ్బంది గైర్హాజరైనట్లు తెలిపారు. ÷ూఈం÷ూ ద్వారా పారిశుధ్య కార్మికుల హాజరు రికార్డులను తారుమారు చేసినట్లు గుర్తించారు. 49 భవనాల నిర్మాణాలకు కావాల్సిన అనుమతి దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిలో 21 రోజుల పరిమితికి మించి 12 ఉన్నాయని ఏసీబీ అధికారులు తెలిపారు. అలాగే, 32 అనధికార నిర్మాణ కేసుల్లో 28 కేసుల్లో రెండవ నోటీసులు జారీ చేయకపోవడం, ఉ?5 అనధికార భవనాలకు ఉ?3 అనుమతిని అక్రమంగా మంజూరు చేసినట్లు గుర్తించారు. అధికారులపై వచ్చిన ఆరోపణలతో వారి ఖాతాల బ్యాంక్ స్టేట్‌మెంట్లను ఏసీబీ అధికారులు పరిశీలించనున్నారు. ఈ సోదాల్లో కార్యాలయ రికార్డులు, రిజిస్టర్లు, ÷ల్ నోట్స్, డిజిటల్ డేటా స్వాధీనం చేసుకున్నారు. సంబంధిత వ్యక్తులపై అవసరమైన చర్యలకు సిఫార్సు చేస్తూ తెలంగాణ ప్రభుత్వానికి ఏసీబీ అధికారులు నివేదిక ఇవ్వనున్నారు.

# బాలిక అదృశ్యంలో ఘోరం

## అత్యాచారానికి గురైన బాలిక

## గంజాయి సేవించి ముగ్గురు గ్యాంగ్ రేప్

**హైదరాబాద్,ఫిబ్రవరి20(ఆర్ఎన్ఎ):** హైదరాబాద్ శివార్లలోని నార్సింగి ప్రాంతంలో అదృశ్యమైన మైనర్ బాలిక కేసు సంచలన మలుపు తిరిగింది. మూడు రోజుల క్రితం పుప్పాలగూడా పాషా కాలనీలోని తన ఇంటి నుంచి బయటకు వెళ్లిన బాలిక తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. తమ కూతురు కనిపించడం లేదంటూ వారు నార్సింగి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి గాలింపు చర్యలు ప్రారంభించారు. దర్యాప్తు కొనసాగుతున్న క్రమంలో బాలిక అదృశ్యం వెనుక దారుణ ఘటన చోటుచేసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. పోలీసుల ప్రాథమిక విచారణలో వెలుగులోకి వచ్చిన వివరాల ప్రకారం.. సోహెల్ అనే యువకుడు బాలికను నమ్మించి తనతో పాటు బయటకు తీసుకెళ్లాడు. అనంతరం ఘట్‌కేసర్ సమీపంలోని రాంపూర్ ప్రాంతానికి తీసుకెళ్లి, తన స్నేహితులు అర్బాజ్, ఇమ్రాన్‌తో కలిసి బాలికపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డాడు. నిందితులు గంజాయి సేవించిన అనంతరం బాలికపై ఈ దారుణానికి ఒడిగట్టినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. బాలికను మోసం చేసి తీసుకెళ్లి, పథకం ప్రకారం ఈ నేరానికి పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటన వెలుగులోకి రావడంతో పోలీసులు వెంటనే చర్యలు చేపట్టి నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

# హెరిటేజ్‌ను బద్నాం చేయడమే జగన్ పని

## పదేపదే అబద్ధాలు చెప్పడం జగన్‌కు అలవాటు... జగన్‌కున్న రోగాన్ని గూగుల్ కూడా చెప్పలేకపోతోంది

## మీడియా సమావేశంలో హోంమంత్రి అనిత విమర్శలు

**అమరావతి,ఫిబ్రవరి20(ఆర్ఎన్ఎ):** హెరిటేజ్ క్లీన్ చిట్‌లో ఉన్న సంస్థ అని, ఆ సంస్థలో ఏదో జరిగిపోతోందని ప్రజలను జగన్ తప్పుదోవ పట్టిస్తున్నారని హోం మంత్రి అనిత అన్నారు. గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. చెప్పిన అబద్ధాన్ని పదే పదే మూడు గంటలపాటు చెప్పినందుకు జగన్‌కు గిన్నిస్ రికార్డు ఇవ్వొచ్చని ఎద్దేవా చేశారు. హెరిటేజ్ సంస్థపై బురద చల్లడమే పనిగా కొండను తవ్వి ఎలుకను కూడా పట్టలేకపోయారని అన్నారు. ఇందాపూర్ డెయిరీ నుంచి హెరిటేజ్ సంస్థ కొన్ని ఉత్పత్తులు కొనుగోలు చేస్తే తప్పేంటని ప్రశ్నించారు. హెరిటేజ్ ఇప్పటి వరకు ఏ సంస్థకు నెయ్యి సరఫరా చేయలేదని స్పష్టం చేశారు.జగన్‌తో సహవాసం చేసే సరికి మాజీ మంత్రి బొత్స సత్యనారాయణకు నెయ్యికి, చీజ్‌కు తేడా తెలియకుండా పోయిందని ఎద్దేవా చేశారు. ' హెరిటేజ్‌పై జగన్ చెప్పింది అవాస్తవమని ఆయనకూ తెలుసు. మేం నిజాలు చెప్పినా జగన్‌కు అర్థం కాదు. అందుకే ప్రజల ముందు అన్ని విషయాలు బయటపెడుతున్నాం. 3 గంటల ప్రెస్‌మీట్ పెట్టి కల్తీ జరిగిందని చెప్పిన వ్యక్తి.. బాబాయ్ హత్యపై ఎందుకు నోరెత్తలేదు. నెయ్యి కల్తీపై చర్చకు సిద్ధమని ఎందుకు చెప్పలేకపోతున్నారు. ఈ వ్యవహారంపై మాట్లాడలేకే.. సంబంధం లేని హెరిటేజ్ అంశాన్ని తీసుకొచ్చారు. వీక్షకుల దృష్టిని ఆకర్షించేందుకే జగన్ మాట్లాడుతారు తప్ప.. ఆయన దగ్గర ఏ ఆధారాలూ ఉండవని, ఆయన చెప్పేది వాస్తవం కాదని వెల్లడించారు. వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి ఉన్న రోగం ఏంటో గూగుల్ కూడా చెప్పలేకపోతోందని హోంమంత్రి అనిత వ్యంగ్యాస్త్రాలు సంధించారు. వైఎస్ జగన్ ఒరిజినల్ హ్యాబిట్యుయల్ క్రిమినల్ అని అన్నారు. చెప్పిన అబద్ధాన్ని పదే పదే 3 గంటలు ప్రెస్ మీట్‌లో చెప్పినందుకు గిన్నిస్ రికార్డు కూడా ఇవ్వొచ్చంటూ ఎద్దేవా చేశారు. హెరిటేజ్ ఇప్పటి వరకు ఏ సంస్థకూ నెయ్యి సరఫరా చేయలేదు. జగన్‌తో సావాసం చేసేసరికి బొత్సకు.. నెయ్యికి, చీజ్‌కు తేడా తెలీకుండా పోయింది. హెరిటేజ్‌పై జగన్ చెప్పింది అవాస్తవాలని బొత్సకు తెలుసు. మేం నిజాలు చెప్పినా జగన్‌కు అర్థం కాదు. అందుకే ప్రజల ముందు అన్ని విషయాలూ బయటపెడుతున్నాం అన్నారు. కల్తీపై చర్చకు సిద్ధమని జగన్ ఎందుకు చెప్పలేకపోతున్నాడు. లడ్డూ కల్తీపై మాట్లాడలేకే సంబంధం లేని హెరిటేజ్ అంశాన్ని తెచ్చాడు. కల్తీ లడ్డూ పైనా.. హెరిటేజ్ నిరాధార ఆరోపణలపైనా అసెంబ్లీలో చర్చించటానికి మేం సిద్ధం. వైసీపీ తాలూకు చైర్మన్ కౌన్సిల్‌లో ఉండి, చర్చకు అవకాశం ఇవ్వట్లేదని జగన్ అనటం హాస్యాస్పదం. వ్యూవర్‌షిప్ అటెన్షన్ కోసం జగన్ మాట్లాడతారే తప్ప.. ఆయన దగ్గర ఏ ఆధారాలు ఉండవు. చెప్పేది వాస్తవం కాదు' అని అన్నారు.



# రేవంత్ రెడ్డి క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు విచారణ

**హైదరాబాద్,ఫిబ్రవరి20(ఆర్ఎన్ఎ):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు విచారణ చేపట్టింది. భూపాలపల్లి, మొగులపల్లి పోలీస్‌స్టేషన్లలో 2023లో రేవంత్‌రెడ్డిపై కేసులు నమోదయ్యాయి. ఈ కేసులకు సంబంధించి భూపాలపల్లి కోర్టులో హాజరునుంచి హైకోర్టు మినహాయింపు నిచ్చింది. బహిరంగ సభల్లో తనపై తీవ్ర ఆరోపణలు చేశారంటూ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి చేసిన ఫిర్యాదు మేరకు రేవంత్‌పై 2 కేసులు నమోదయ్యాయి.

ఈ రెండు కేసులను కొట్టివేయాలని రేవంత్‌రెడ్డి క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు.. కోర్టులో హాజరు నుంచి మినహాయింపు ఇచ్చింది. కౌంటర్ దాఖలుకు గండ్ర తరఫు న్యాయవాది సమయం కోరడంతో తదుపరి విచారణను న్యాయస్థానం 3 వారాలకు వాయిదా వేసింది.

## పల్నాడు జిల్లాలో ఇంటర్ పరీక్షలకు హాజరుకానున్న 34,376 మంది విద్యార్థులు



**నరసరావుపేట, పల్నాడు జిల్లా ఫిబ్రవరి 20 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** పల్నాడు జిల్లాలో ఇంటర్ పరీక్షలకు 34,376 మంది విద్యార్థులు హాజరుకానున్నారని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిని లీలావతి దేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 23వ తేదీ నుంచి ఇంటర్ మొదటి సంవత్సరం 24వ తేదీ నుంచి ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభం కానున్నాయని తెలిపారు. 17,740 మంది విద్యార్థులు ప్రథమ సంవత్సరం పరీక్షలు రాస్తుండగా 16,636 మంది ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాస్తారని తెలిపారు. ఇందుకోసం జిల్లా వ్యాప్తంగా 49 పరీక్షా కేంద్రాలను వినియోగించుకుంటున్నట్లు తెలిపారు. చిలకలూరిపేట 6, నరసరావుపేట 15, వినుకొండ పిడుగురాళ్లలో నాలుగు చొప్పున, సత్తనపల్లి 6, మాచర్ల 3, గురజాల,ధరణికోట 2 చొప్పున, పెదకూరపాడు, నాగార్జునసాగర్, దుర్గి, దాచేపల్లి, అచ్చంపేట, కారంపూడి, బెల్లంకొండ ఒక్కొక్కటి చొప్పున పరీక్షా కేంద్రాలు ఉంటాయన్నారు. పరీక్షల నిర్వహణకు 600 సీసీ కెమెరాలు వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే 16 పోలీస్ స్టేషనులకు పరీక్షా పత్రాలు చేరుకున్నాయన్నారు. ఇప్పటికే హాల్ టికెట్లు పంపిణీ చేయడం జరిగిందని తీసుకోని వారు వెంటనే తీసుకోవాలని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి వేయిస్తున్నట్లు తెలిపారు. అరగంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. ఒక్క నిమిషం లేట్ అయిన అనుమతించబడదని తెలిపారు. మూడు ఫ్లయింగ్ స్క్వాడ్లు, మూడు సెట్టింగ్స్ స్క్వాడ్లు పర్యవేక్షణలో ఉంటాయన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద అన్ని సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇంకా ఏమైనా సందేహాలు ఉంటే 08647-223355 నంబర్ను సంప్రదించాలని తెలిపారు.

## నందిగామలో పేకాట శిబిరంపై మెరుపుదాడి...



**నందిగామ ఫిబ్రవరి 20 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** మండలంలో అసాంఘిక కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించిన పోలీసులు తమ మాట నిలబెట్టుకున్నారు. కంచికచర్ల--మొగులూరు రోడ్డులోని ఓ సుబాబుల్ తోటలో రహస్యంగా కొనసాగుతున్న పేకాట శిబిరంపై పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు. ఈ దాడిలో ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై నాని నరేందర్ తెలిపారు. వారి వద్ద నుంచి రూ.6,150 నగదు, 8 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. స్థానికుల సమాచారం మేరకు ఆ ప్రాంతంలో కొంతకాలంగా రహస్యంగా పేకాట శిబిరం నిర్వహిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. వెంటనే ప్రత్యేక బృందంతో అక్కడికి చేరుకున్న పోలీసులు అకస్మాత్తుగా దాడి చేయడంతో పేకాటలో నిమగ్నమైన వారు ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురయ్యారు. కొందరు అక్కడి నుంచి పారిపోవడానికి ప్రయత్నించినప్పటికీ పోలీసులు చాకచక్యంగా ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. సంఘటన స్థలంలో పేకాట సామగ్రి, నగదు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మండలంలో ఎలాంటి జూదం, మద్యం, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు తావివ్వబోమని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రశాంత వాతావరణాన్ని భంగం చేసే చర్యలను కఠినంగా అణచివేస్తామని హెచ్చరించారు. ప్రజలు కూడా అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ దాడితో మండలంలో పేకాట శిబిరాలు నిర్వహిస్తున్న వారిలో భయాందోళనలు నెలకొన్నాయి. పోలీసులు ఇలాంటి తనిఖీలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

## సుబాబుల్ కర్రల లోడ్‌తో ట్రాక్టర్ బోల్తా కర్రల కిందపడి యువకుడి దుర్మరణం...



**నందిగామ ఫిబ్రవరి 20 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** వత్సవాయి గ్రామ శివారులో విషాదం చోటుచేసుకుంది. సుబాబుల్ కర్రల లోడ్‌తో వెళ్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి పొలంలోకి దూసుకెళ్లి బోల్తా పడటంతో ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. మృతుడిని తిరుమలయ్యగా గుర్తించారు. వివరాల ప్రకారం, శుక్రవారం ఉదయం సుబాబుల్ కర్రలతో నిండిన ట్రాక్టర్ గ్రామ శివారు నుంచి వెళ్తోంది. లోడ్ ఎక్కువగా ఉండటంతో పాటు రహదారి పక్కన మట్టిబండలు ఉండటం వల్ల డ్రైవర్ నియంత్రణ కోల్పోయినట్లు స్థానికులు చెబుతున్నారు. ఒక్కసారిగా ట్రాక్టర్ పొలంలోకి దూసుకెళ్లి బోల్తా పడింది. ట్రాక్టర్‌పై కూర్చున్న తిరుమలయ్య కర్రల కింద ఇరుక్కుపోయాడు. ప్రమాదం గమనించిన స్థానికులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని కర్రలను తొలగించే ప్రయత్నం చేశారు. అయితే భారీగా లోడ్ ఉండటంతో వెంటనే బయటకు తీసేందుకు వీలుకాలేదు. కర్రల కింద పడి ఊపిరాడక తిరుమలయ్య అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమా, లేక యాంత్రిక లోపమా అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు .

## విస్సన్నపేట లో బీభత్సం సృష్టించిన కారు...



**నందిగామ ఫిబ్రవరి 20 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** విస్సన్నపేటలో శుక్రవారం మద్యం మత్తులో ఉన్న ఇద్దరు యువకులు కారుతో బీభత్సం సృష్టించారు. రోడ్డు పక్కన నిలిపిన వాహనాలను ఢీకొట్టి, స్థానికులను భయభ్రాంతులకు గురిచేశారు. కారును అడ్డుకునేందుకు ప్రయత్నించిన స్థానికులను తప్పించుకుంటూ అతివేగంతో నూజివీడు రోడ్డులోని విద్యుత్ స్తంభాన్ని ఢీకొని కారు ఆగిపోయింది. ఈ ఘటనలో ఎవరికీ ప్రాణాపాయం తప్పింది. పోలీసులు కారు నడుపుతున్న ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు.

## కొనకంచిలో కల్లు విందు విషాదం...

### హత్యా? హార్ట్‌అటాక్‌నా?...




**నందిగామ ఫిబ్రవరి 20 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** కొనకంచి గ్రామ శివారు తాటివనం వద్ద ఓ వ్యక్తి అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందిన ఘటన కలకలం రేపింది. మృతుడు నందిగామకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. మధ్యాహ్నం నుంచి అక్కడే కల్లు సేవిస్తున్న అతను, తనతో వచ్చిన వారితో ఏదో విషయంపై ఘర్షణకు దిగినట్లు స్థానికులు చెబుతున్నారు. ఆ తర్వాత కొద్ది సేపటికే అతడు మృతిగా కనిపించడంతో అనుమానాలు మరింత గాఢమయ్యాయి సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. చుట్టుపక్కల పరిస్థితులను పరిశీలించి, అక్కడ ఉన్న వారిని విచారించారు. మృతుడి శరీరంపై గాయాలున్నాయా లేదా అన్న దానిపై స్పష్టత కోసం వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మధ్యాహ్నం వరకు మృతుడు తనతో వచ్చిన వారితో కలిసి కల్లు సేవించినట్లు సమాచారం. ఆ సమయంలో మాటామాటా పెరిగి గొడవ జరిగినట్లు చెబుతున్నారు. గొడవ అనంతరం అతను అపస్మారక స్థితిలో పడిపోయాడా, లేక ఎవరైనా దాడి చేశారా అన్నది ఇంకా స్పష్టత రాలేదు. అతనితో ఉన్న వ్యక్తులు అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు సమాచారం. ఈ ఘటన హత్యా, లేక ప్రమాదవశాత్తూ జరిగిన మృతినా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. పూర్తి వివరాలు పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాతే వెల్లడవుతాయని పోలీసులు తెలిపారు. గ్రామంలో ఈ ఘటనతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది .

## సేంద్రియ మేళాకు పటిష్ట ఏర్పాట్లు : జేసీ ఇలక్కియ..



**నందిగామ ఫిబ్రవరి 20 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** ఏకొండూరు మండలం కృష్ణారావు పాలెంలో ఈ నెల 21న భారీ స్థాయిలో జిల్లాస్థాయి సేంద్రియ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ తెలిపారు. ఈ మేళా లక్ష్యం ప్రజల్లో సేంద్రియ ఉత్పత్తులపై అవగాహన పెంచడం, సేంద్రియ సాగుపై రైతులకు శిక్షణ ఇవ్వడం. మేళాలో శిక్షణ, అవగాహన కార్యక్రమాలు, స్టాళ్ల ఏర్పాటు, సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన వంటివి ఉంటాయి. ఈ నెల 22న విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ మైదానంలో కూడా ప్రకృతి వ్యవసాయ మేళా నిర్వహించనున్నారు.

## సహకార సంఘాల ఉద్యోగుల ఆందోళన...



**నందిగామ ఫిబ్రవరి 20 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** తిరువూరు పట్టణంలో కేడీసీసీ బ్యాంక్ కార్యాలయం ఎదుట, తిరువూరు, గంపలగూడెం, ఎ కొండూరు, విసన్నపేట మండలాల సహకార సంఘాల సిబ్బంది గురువారం 4వ రోజు నిరవధిక సమ్మెలో పాల్గొన్నారు. జీవో నెం 36 అమలు చేయాలని, 2019-2024 మధ్య పెండింగ్‌లో ఉన్న పీఆర్సీలను వెంటనే చెల్లించాలని, 2019 నుంచి ఉద్యోగాలు చేస్తున్న వారిని రెగ్యులర్ చేయాలని, గ్రాట్యూటీ చట్ట ప్రకారం చెల్లించాలని, రిటైర్మెంట్ వయస్సును 60 నుంచి 62కు పెంచాలని వారు డిమాండ్ చేశారు. తమ డిమాండ్లు నెరవేరే వరకు పోరాటం కొనసాగిస్తామని, లేనిపక్షంలో ఆమరణ నిరాహార దీక్షకు దిగుతామని ఆప్కాబ్ జేఏసీ నాయకులు బొల్లినేని రఘురామ్ తెలిపారు.


## పోక్సో బెయిల్‌కు రూ.50వేలు... ఏసీబీకి దొరకక ఎస్ఐ జంప్!...



**నందిగామ ఫిబ్రవరి 20 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** పోక్సో కేసులో నిందితుడికి స్టేషన్ బెయిల్ మంజూరు చేస్తానంటూ రూ.50 వేల లంచం డిమాండ్ చేసిన వత్సవాయి ఎస్ఐ ఉమామహేశ్వరరావు ఏసీబీ దాడి నుంచి త్రుటిలో తప్పించుకున్నారు. ముందస్తు సమాచారం ఆధారంగా పక్కా ప్రణాళికతో స్టేషన్‌కు చేరుకున్న ఏసీబీ అధికారులు ఎస్ఐను పట్టుకునేలోపే ఆయన అక్కడి నుంచి జారుకున్నారు. వివరాల ప్రకారం, పోక్సో కేసులో నిందితుడికి స్టేషన్ బెయిల్ కల్పించేందుకు ఎస్ఐ రూ.50 వేలు ఇవ్వాలని బాధితుడిని ఒత్తిడి చేసినట్లు సమాచారం. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. వారి సూచనల మేరకు మంగళవారం డబ్బుతో వత్సవాయి పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. ఇదే సమయంలో స్టేషన్ పరిసరాల్లో అనుమానాస్పదంగా కనిపించిన కొత్త వ్యక్తులను గమనించిన ఓ కానిస్టేబుల్ అప్రమత్తమయ్యాడు. పరిస్థితిని గ్రహించిన ఎస్ఐ ఉమామహేశ్వరరావు వెంటనే స్టేషన్ నుంచి వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. ఏసీబీ అధికారులు స్టేషన్‌లోకి చేరేసరికి ఎస్ఐ అందుబాటులో లేకపోవడంతో నిరాశ వ్యక్తం చేశారు. స్టేషన్ సిబ్బందిని ప్రశ్నించి వివరాలు సేకరించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సమాచారం. పరారీలో ఉన్న ఎస్ఐని త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని ఏసీబీ వర్గాలు తెలిపాయి. పోక్సో వంటి సున్నితమైన కేసులో లంచం డిమాండ్ చేయడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ ఘటనతో పోలీసు శాఖలో కలకలం రేగింది. అవినీతికి పాల్పడే అధికారులపై కఠిన చర్యలు తప్పవని ఉన్నతాధికారులు స్పష్టం చేసినట్లు తెలిసింది.

## పాడి రైతుల ప్రయోజనాలు దెబ్బతీశారు

## హెరిటేజ్‌పై విమర్శలు దృష్టి మళ్లింపే: దేవినేని ఉమా...



**నందిగామ ఫిబ్రవరి 20 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** మాజీ సీఎం జగన్ పాలనలో పాడి రైతుల ప్రయోజనాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని మాజీ మంత్రి దేవినేని ఉమా ఆరోపించారు. శుక్రవారం గొల్లపూడిలోని తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ పలు విమర్శలు చేశారు. కల్తీ నెయ్యి అంశంపై ప్రజల్లో చర్చ జరుగుతున్న వేళ దాని నుంచి దృష్టి మళ్లించేందుకే వైసీపీ నాయకులు హెరిటేజ్‌పై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. జగన్ ప్రభుత్వ హయాంలో అమూల్ డెయిరీకి వ్యాపారాన్ని మోసపూరితంగా అప్పగించారని ఆయన విమర్శించారు. రాష్ట్రంలోని సహకార, ప్రైవేట్ డెయిరీలను పక్కనబెట్టి ఒకే సంస్థకు ప్రాధాన్యం ఇవ్వడం వల్ల స్థానిక పాడి రైతులు నష్టపోయారని అన్నారు. రైతులకు చెల్లింపుల్లో ఆలస్యం, పాల సేకరణలో అవ్యవస్థలు నెలకొన్నాయని ఆరోపించారు. హెరిటేజ్ సంస్థపై అనవసర ఆరోపణలు చేసి ప్రతిష్ఠను దెబ్బతీయాలని చూస్తున్నారని ఉమా వ్యాఖ్యానించారు. వాస్తవాలను ప్రజలకు తెలియజేయకుండా రాజకీయ లాభం కోసం దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. పాడి రంగాన్ని బలోపేతం చేయాల్సింది పోయి రాజకీయ కక్ష సాధింపుకే ప్రాధాన్యం ఇచ్చారని అన్నారు. రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి స్పష్టమైన విధానాలు అవసరమని, రైతులకు న్యాయమైన ధరలు, సమయానికి చెల్లింపులు జరగాలన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై ప్రజలే తీర్పు చెబుతారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జంట హత్యల కేసులో నిందితుల అరెస్ట్



**శింగనమల ఫిబ్రవరి 20 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** ఇటీవల సంచలనం సృష్టించిన జంట హత్యల కేసులో నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. కేసు వివరాలను శింగనమల పోలీస్‌స్టేషన్‌లో సీఐ కౌలుట్లయ్య విలేకరులకు వెల్లడించారు. ఆయన తెలిపిన మేరకు... శింగనమల మండలం తరిమెల గ్రామానికి చెందిన దండోరా నల్లప్పకు ఇద్దరు భార్యలు. నల్లప్ప మరణించిన తరువాత ఆయనకు చెందిన భూమితో పాటు ఇంటిని చిన్న భార్య దండోరా ఎల్లమ్మ, ఆమె కుమారుడు దండోరా అంబేడ్కర్ అలియాస్ చిన్న తమ పేరున మార్చుకున్నారు. తమకు తెలియజేయకుండానే ఇలా చేయడంతో పెద్ద భార్య లక్ష్మీదేవి, ఆమె కుమారులు దండోరా మాదిగ జగ్జీవన్ రాం అలియాస్ మోహన్, దండోరా ఓంకార్ అలియాస్ పెట్టి రగిలిపోయారు. ఎల్లమ్మ, ఆమె కుమారుడిపై కక్ష పెంచుకున్నారు. ఈ నెల 2న రాత్రి 10.30 గంటల సమయంలో ఇంట్లో నిద్రిస్తున్న ఎల్లమ్మ, చిన్నను తమ స్నేహితులైన గార్లదిన్నె మండలం ఇల్లూరు గ్రామానికి చెందిన శ్రీనివాసులు, పెద్దవడుగూరు మండలం వీరేపల్లికి చెందిన మండ్ల సాయి కిరణ్‌తో కలిసి మోహన్, పెట్టి హతమార్చి పరారయ్యారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుల కోసం గాలించారు. రాబడిన సమాచారం మేరకు ఈనెల 18న సాయంత్రం నాలుగు గంటల సమయంలో పాత కల్లూరు--తరిమెల రోడ్డు మార్గంలోని విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో నిందితులను అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు. సమావేశంలో శింగనమల, గార్లదిన్నె, నార్పల ఎస్ఐలు విజయకుమార్, మహమ్మద్ గౌస్, సాగర్, ఏఎస్ఐ చితంబరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి లే అవుట్ క్రమబద్ధీకరణకు చర్యలు

### అహుడా వైస్ చైర్మన్ విష్ణుచరణ్ ఆదేశం



**అనంతపురం ఫిబ్రవరి 20 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** అహుడా పరిధిలోని ప్రతి లే అవుట్‌నూ క్రమబద్ధీకరించాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను అనంతపురం -- హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (అహుడా) వైస్ చైర్మన్ సి. విష్ణుచరణ్ ఆదేశించారు. లే అవుట్ల క్రమబద్ధీకరణ అంశంపై అనంతపురంలోని అహుడా కార్యాలయంలో సంబంధిత అధికారులతో ఆయన సమీక్షించారు. అహుడా చైర్మన్ టి.సి. వరుణ్, సెక్రటరీ జి. రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విష్ణుచరణ్ మాట్లాడుతూ.. ఎంఐజీ లే అవుట్లలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని, ప్రతి ఫ్లాట్ కొనుగోలుదారునికి మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనధికార లేఅవుట్లు, ప్లాట్ల నియంత్రణ పథకం (ఎల్ఆర్ఎస్--2020) కింద క్రమబద్ధీకరణకు ప్రభుత్వం అవకాశం కల్పించిన నేపథ్యంలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిశీలించి తక్షణమే పరిష్కరించాలన్నారు. అక్రమంగా లే అవుట్లు వేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ఎంఐజీ పేమెంట్లు, రిజిస్ట్రేషన్ల అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో అహుడా పీఓ ఇషాక్, ఇంజినీర్ దుష్యంత్, ఈఓ అరుణ కుమారి, ఏఓ రవిచంద్రన్, పబ్లిక్ హెల్త్ ఆఫీసర్, జేపీఓ హరీష్ చౌదరి, డీఈ రేవంత్, సర్వేయర్ శరత్ తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో వశిష్ట వారధి నిర్మాణ పనులు



**భీమవరం ఫిబ్రవరి 20 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** నరసాపురం ప్రజల చిరకాల వాంఛ ఎన్‌హెచ్ఎ--216 బైపాస్ రోడ్డు నిర్మాణానికి న్యాయపరమైన అడ్డంకులు తొలగిపోయాయని, వశిష్ట వారధి, నరసాపురం బైపాస్ రోడ్డు నిర్మాణానికి మార్గం సుగమమైందని త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని కేంద్ర ఉక్కు శాఖ సహాయమంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ అన్నారు. జిల్లా బీజేపీ కార్యాలయంలో ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ త్వరలోనే బైపాస్ రోడ్ నిర్మాణ పనులు, వశిష్ట వారధి నిర్మాణ పనులు ప్రారంభమయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. రెండు లైన్ల రహదారిగా ఉన్న ఎన్‌హెచ్ 216ను నాలుగు లైన్ల జాతీయ రహదారిగా అభివృద్ధి చేయడానికి అధికారులు అంగీకరించారని తెలిపారు. ఎన్‌హెచ్ 216 నరసాపురం బైపాస్ రోడ్డు నిర్మాణంతో పాటు ఎన్‌హెచ్ 165 దిగమర్రు ఆకివీడు రహదారి, భీమవరం బైపాస్ నిర్మాణం పనులు పూర్తి అయ్యేలా కృషి చేస్తానని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ తెలిపారు.

# 13 నుంచి రెవెన్యూ క్రీడలు: ఆర్డీవో



**టెక్కలి, ఫిబ్రవరి 20 (నేటి మనదేశమ్) :** జిల్లా కేంద్రం శ్రీకాకుళంలో వచ్చే నెల 13 నుంచి 15వ తేదీ వరకు రెవెన్యూ క్రీడలు నిర్వహించనున్నట్టు ఆర్డీవో ఎం.కృష్ణమూర్తి తెలిపారు. గురువారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశమై క్రీడలు నిర్వహణ, కల్చరల్ ఈవెంట్స్‌పై సమీక్షించారు. జిల్లా కేంద్రంలో డిప్యూటీ కలెక్టర్ క్యాడర్ స్థాయి అధికారులతో ఈ రెవెన్యూ క్రీడలు ప్రారంభమవుతాయని వివరించారు. పెద్ద ఎత్తున ఆయా మండలాల నుంచి క్రీడాకారులు ఈ రెవెన్యూ క్రీడల్లో పాల్గొనే టట్లు చూడాలని రెవెన్యూ అసోసియేషన్ సభ్యులు కోరారు. ఈ క్రీడలు. స్నేహ భావంతో జరిగేటట్లు చూడాలని ఆర్డీవో వారికి దిశా నిర్దేశించారు. ఆర్డీవోను కలిసిన వారిలో డీవీఎస్ఎన్ రాజు, నాయక్, లింగరాజు, రామారావు, నారాయణ, లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

**'క్రీడా పోటీలు విజయవంతం చేయాలి'**

పలాస : జిల్లా కేంద్రంలో డిప్యూటీ కలెక్ట ర్ కేడర్ స్థాయిలో వచ్చే నెల 13 నుంచి 15వ తేదీ వరకూ నిర్వహించనున్న రెవెన్యూ క్రీడా పోటీలను విజయవంతం చేయాలని పలాస రెవెన్యూ డివిజన్ అసోసియేషన్ అధ్యక్షులు, సభ్యుల బృందం కోరారు. ఈ మేరకు గురువారం పలాస ఆర్డీవో వెంకటేష్‌ను కలిసి మాట్లాడారు. ఈ పోటీల్లో పలాస డివిజన్ అధికారులు, సిబ్బంది పాల్గొంటున్నారని, విజయవంతం చేసేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు డీవీవీఎస్ఎన్ రాజు, నాయక్, లింగరాజు ఆర్.రామారావు,గిరిరాజు పాల్గొన్నారు.

## 14న జాతీయ లోక్ అదాలత్



**కదిరి, ఫిబ్రవరి 20 (నేటి మనదేశమ్) :** కేసుల సత్వర పరిష్కార మార్గమే లక్ష్యంగా మార్చి 14న జాతీయ లోక్ అదాలతను నిర్వహిస్తున్నామని, దాన్ని విజయవంతం చేయాలని న్యాయాధికారులు జయలక్ష్మి, లోకనాథం సూచించారు. స్థానిక కోర్టులో న్యాయవాదులు, బ్యాంక్ అధికారులతో గురువారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. నగదు వ్యవహారాలు, భార్యభర్తలు, రెవెన్యూ సమస్యలు, కార్మిక, చెక్‌బౌన్స, విద్యుత, నీటి బిల్లులు తదితర సమస్యలను ఈ లోకదాలత ద్వారా పరిష్కరించుకోవాలన్నారు.

# సహకార సంఘాల ఉద్యోగుల నిరవధిక సమ్మె



**రాయదుర్గం, ఫిబ్రవరి 20 (నేటి మనదేశమ్) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ ఐక్యవేదిక పిలుపుమేరకు దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోరుతూ సహకార సంఘాల జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు రాయదుర్గంలో శుక్రవారం అనంతపురం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు కార్యాలయం వద్ద సహకార సంఘాల ఉద్యోగులు సమ్మె చేపట్టారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, కోశాధికారి హనుమంత రెడ్డి, ఉపాధ్యక్షులు రమణారెడ్డి, మోహన మంగళం, డివిజన్ కార్యదర్శులు ఆంజనేయులు, రామాంజనేయులు, నారాయణస్వామి, నరసప్ప, పిఎసిఎస్ అధ్యక్షులు పాల్గొన్నారు. వీరికి సీఐటీయూ, ఏఐటీయూసీ, సిపిఎం, సిపిఐ, ఏపీ రైతు సంఘం, ఏఐవైఎఫ్ నాయకులు మద్దతు తెలిపారు.

# 23 నుంచి 27 వరకు రిలే నిరాహారదీక్షలు



**విజయనగరం,ఫిబ్రవరి 20 (నేటి మనదేశమ్) :** ప్రస్తుతం జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని, మిగిలిన మినీ సెంటర్లను మెయిన్ కేంద్రాలుగా మార్చాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి.ఇందిరా, పార్వతీ పురం అంగన్వాడీ ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు అలివేలు, గౌరీమణి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ప్రాజెక్ట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఇందిర మాట్లాడుతూ పేద గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలకు అంగన్వాడీవర్కర్లు, హెల్పర్లు, మినీవర్కర్లు అనేక సేవలు అందిస్తున్నారని, వీరికి వేతనాల పెంపు, తదితర సమస్యలు పరిష్కరించాలని 2023 డిశంబర్లో 42 రోజుల పాటు చారిత్రాత్మక సమ్మె ముగింపు సందర్భంగా నేటి నాయకులు హామీ ఇచ్చి కూటమి ప్రభుత్వంగా ఏర్పడిన తర్వాత కూడా అంగన్వాడీల వేతనాలు పెంచలేదని విమర్శించారు. అనేకమార్లు ప్రభుత్వానికి విన్నవించినప్పటికీ అంగన్వాడీలకు వేతనాలు పెంచలేదని, 2024 మార్చిలో అంగన్వాడీలకు గ్రాట్యూటీ అమలు చేస్తామని జిఓ 8 ఇచ్చారని, అయితే నేటికీ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ చట్టం అమలుచేయడానికి నిబంధనలు రూపొందించక పోవడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. 2025 డిశంబర్ తర్వాత కొంత మంది రిటైర్మెంట్ అయ్యారని, కొంత మంది సర్వీసులో ఉండి మరణించారని వారికి ఎటువంటి బెనిఫిట్ రావడంలేదని తెలిపారు. అంగన్వాడీ వర్కర్లకు సంక్షేమ పథకాలు అమలుకావడం లేదనీ, హెల్పర్ల ప్రమోషన్లో రాజకీయ జోక్యం వల్ల అర్హులు ప్రమోషన్లు కోల్పోతున్నారని దీన్ని వెంటనే అరికట్టాలని కోరారు. ప్రీస్కూల్ పిల్లలకు సాయం త్రం ఇస్తున్న స్నాక్స్‌ను నిలిపివేయడం దారుణమన్నారు. ఈ సమస్యలపై ఈనెల 23 నుంచి 27 వరకు రిలే నిరాహారదీక్షలు, ప్రాజెక్టు, జిల్లా స్థాయిల రిలే నిరాహార దీక్షలు, మార్చి 2న విజయవాడలో మహా ధర్నా జరగనుందని, కావున అంగన్వాడీ వర్కరుల హెల్పర్లు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26000 ఇవ్వాలని, పెండింగ్లో ఉన్న 1810 మినీ వర్కర్లకు క్వాలిఫికేషన్ రిలక్సేషన్ ఇచ్చి మెయిన్ సెంటర్లుగా మార్చాలని, గ్రాట్యూటీ అమలుకు గైడ్‌లైన్స్ రూపొందించి, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలని, అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అర్బన్, రూరల్ తేడా లేకుండా అందరికీ అమలు చేయాలని, హెల్పర్ల ప్రమోషన్లకు నిర్దిష్టమైన గైడ్లైన్స్ రూపొందించి అమలుచెయ్యాలని, పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు వెంటనే భర్తీచేయాలని, మేనెల అంతా వేసవి సెలవుల జిఓ వెంటనే ఇవ్వాలని తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేకుంటే ఆందోళనను మరింత ఉధృత చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సెక్టార్ నాయకులు కె.రాజేశ్వరి, జ్యోతి, గౌరి, కృష్ణవేణి, సాయి, లక్ష్మి, చిన్నమ్ములు, టి.రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలపై అప్రమత్తం: ఎస్పీ



**విజయనగరం క్రైం, ఫిబ్రవరి 20 (నేటి మనదేశమ్) :** జిల్లాలోని ప్రజలు అప్రమత్త తతో వ్యవహరిస్తే, సైబర్ మోసాల నుంచి రక్షణ పొందవచ్చునని ఎస్పీ దామో దర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సైబర్ మోసాల పట్ల అవగాహన, అప్రమత్తతే ఆయుధమని.. ఓటీపీలను, వ్యక్తిగత సమాచారం, పాస్‌వర్డ్‌లను ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్ ఎత్తడం, అనుమానాస్పద లింక్‌లను ఓపెన్ చేయడం చేయరాదన్నారు. ఇటీవల ట్రాఫిక్ చలానా పేరుతో లింక్‌లు, ఏపీకే ఫైల్స్ పంపి అమాయక ప్రజలను సైబర్ నేర గాళ్లు దోచుకుంటున్నారని ఆయన తెలిపారు. మొబైల్ ఫోన్లకు కొన్ని లింకులు, క్యూఆర్ కోడ్స్, సందేశాలు, ఈ మెయిల్స్‌ని పంపి, వారి బ్యాంకు ఖాతాల సొమ్ము కాజేస్తున్నారన్నారు. సైబర్ నేరగాళ్లు వాట్సాప్ కాల్ చేసి 'మీరు మాదకద్రవ్యాల కేసులో ఇరుక్కున్నారు..

డిజిటల్ అరెస్టు చేస్తున్నాం.. ఎన్‌ఫోర్సుమెంటు, సీఐడీ, సీబీఐ అధికారులం' అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని, ఎవరైనా ఈ తరహాలో కాల్స్ వస్తే 100/112కి సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు.

# బావిలో చిరుత మృతదేహం



**రాయదుర్గం ఫిబ్రవరి 20 (నేటి మనదేశమ్) :** అనంతపురం జిల్లా రాయదుర్గం పట్టణ సమీపంలోని కొండపై ఏనుగుల బావిలో చిరుత మృతదేహం శుక్రవారం తెల్లవారుజామున స్థానికులకు కనిపించింది. కొండపై వాకింగ్కు వెళ్ళిన కొందరు చిరుత మృతదేహాన్ని ఏనుగుల బావిలో గుర్తించి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. జిల్లా అటవీ అధికారి, క్రింది స్థాయి అధికారులు చిరుత కళేబరాన్ని పోస్టుమార్టం చేసే సిబ్బంది రాయదుర్గం రానున్నారు. చిరుత ప్రమాదవశాత్తు బావిలో పడి మరణించిందా లేదా ఎవరైనా చంపి మృతదేహాన్ని బావిలో పడవేశారా అను విషయాన్ని నిర్ధారించేందుకు చిరుత కళేబరాన్ని బొందనకల్ అటవీ ప్రాంతంలో పోస్టుమార్టం చేయనున్నారు.

## ఎమ్మిగనూరు ఏజీపీగా రసీదుల్లా నియమకం

ఎమ్మిగనూరు : ఎమ్మిగనూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది రషీదుల్లాను స్థానిక జూనియర్ సివిల్ కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లిడర్ (ఏజిపి)గా ప్రభుత్వం నియమించింది. శుక్రవారం జిల్లా కలెక్టర్ సిరి ఉత్తర్వులు జారీ చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ బివి జయ నాగేశ్వర్ రెడ్డికి రుణపడి ఉంటానని, కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో మున్సిపల్ న్యాయ సలహాదారిగా పని చేశారు. ఈ బాధ్యతను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తానని ఆయన తెలిపారు.

# సొంతింటి కల నెరవేర్చుకుంటున్న ఎమ్మెల్యే బాలకృష్ణ

## – సతీమణితో కలిసి సొంతింటికి భూమి పూజ



**హిందూపురం, ఫిబ్రవరి 20 (నేటి మనదేశమ్) :** హిందూపురం శాసనసభ్యులు, సినీ నటుడు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ సొంతింటి కల నెరవేర్చుకుంటున్నారు. శుక్రవారం సతీమణి వసుంధర దేవితో కలిసి ఎమ్మెల్యే బాలకృష్ణ సొంతింటి నిర్మాణం కోసం భూమి పూజ నిర్వహించారు. హిందూపురంలో హ్యాట్రిక్ విజయంతో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నందమూరి బాలకృష్ణ... ఇన్ని రోజులు అద్దె ఇంట్లోనే ఉంటున్నారు. ఎట్టకేలకు ఎమ్మెల్యే బాలకృష్ణ హిందూపురంలో ఓ ఇంటి వాడవుతున్నారు. 2014, 2019, 2024 ఎన్నికల్లో వరుసగా గెలిచిన ఎమ్మెల్యే బాలకృష్ణ.. నియోజకవర్గ పర్యటనకు హైదరాబాద్ నుంచి వచ్చి వెళుతుంటారు. అయినా నియోజకవర్గ ప్రజలు కానీ, కార్యకర్తలు, అభి మానులు... ఎమ్మెల్యే బాలకృష్ణ ఎప్పుడు హిందూపురం వచ్చిన అంతే ఉత్సాహంతో ఉంటున్నారు. ఇటీవల ప్రతిపక్ష నాయకులు ఎమ్మెల్యే బాలకృష్ణపై సంచలన ఆరోపణ చేశారు. హైదరాబాదులో ఉండే బాలకృష్ణ, హిందూపురంలో పరిపాలిస్తున్నారంటూ విమర్శించారు. వారు చేసిన కామెంట్స్ హిందూపురంలో ప్రకంపనలు పుట్టించాయి. ప్రత్యర్థులకు హిందూపురంలో తాను స్థానికుడిని కాదు అని చేస్తున్న వ్యాఖ్యలకు.. అవకాశం ఇవ్వకూడదని ఎమ్మెల్యే బాలకృష్ణ నిర్ణయించుకున్నారు. దీంతో హిందూపురం పట్ట ణంలో సొంతింటి నిర్మాణానికి సిద్ధమయ్యారు. హిందూపురం సమీపంలోని వన్నమ్మ కాలనీలో సర్వే నెంబర్ 445లో 81 సెంట్ల భూమిని ఎమ్మెల్యే బాలకృష్ణ కొనుగోలు చేశారు. ఆ స్థలంలో మూడంతస్తుల భవనంతో పాటు.. స్విమ్మింగ్ పూల్, ఆహ్లాద కరమైన ఉద్యానవనం, ఇతర సౌకర్యాలతో ఇంటి నిర్మాణం చేపడుతున్నట్లు సమాచారం. తమ అభిమాన నటుడు, హ్యాట్రిక్ విక్టరీ కొట్టిన ఎమ్మెల్యే బాలకృష్ణ కొత్త ఇల్లు ఎలా ఉంటుందో అని హిందూపురంలో ప్రతి ఒక్కరు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి



**పార్వతీపురం,ఫిబ్రవరి 20 (నేటి మనదేశమ్) :** ప్రభుత్వ పథ కాలను ప్రజల్లోకి చేర వేయాల్సిన బాధ్యత ప్రభుత్వ ఉద్యోగులేనని, అటువంటి ఉద్యోగులు, ఉపాధ్యా యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి పేర్కొన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో సివిల్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నేతలు ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను కలెక్టర్ దష్టికి తీసుకువచ్చారు. వీటిపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ ఉద్యోగులకు ఏ రకమైన సమస్యలు ఉన్నా, సంకోచించకుండా నేరుగా తనను సంప్రదించవచ్చని భరోసా ఇచ్చారు. సమావేశం జరుగు తుండగానే, ఉద్యోగులు విన్నవించిన కొన్ని చిన్నపాటి సమస్యలకు కలెక్టర్ అప్పటికప్పుడే అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపారు. ఇతర సమస్యలను కూడా త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే పని ఒత్తిడికి గురవుతున్న గ్రామ,వార్డు సచివాలయ ఉద్యోగుల పని భారం తగ్గించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఐవీఆర్ఎస్ కాల్స్ పట్ల పునఃపరిశీలించాలని కోరగా, వాటిని పరిశీలించడం జరిగిందని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 7న మహిళలతో ఆటలు, క్రీడలు, పాటలు వంటివి నిర్వ హించుకొని సన్మానం చేసుకునేందుకు ఆ రోజు అనుమతిని మంజూరు చేశారు. అనంతరం వివిధ ఉద్యోగ సంఘ నాయకులు జిల్లా కలెక్టరును దుస్సాలువతో ఘనంగా సత్కరించారు. ఎపిఎన్‌జిఒ అసోసియేషన్ అధ్యక్షులు జివిఆర్ఎస్ కిషోర్, కార్యదర్శి కె.రంగాచారి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఉద్యోగులకు అందిస్తున్న సహాయ సహ కారాలతో జిల్లాను అభి వృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. సమావేశంలో ఎపి రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గొట్టాపు శ్రీరామ్మూర్తి, లక్ష్మీకుమార్, యుటిఎఫ్ నాయకులు మురళీ మోహన్, పిఆర్‌టియు తవిటి నాయుడు, ఎపిటిఎఫ్ కూర్మినాయుడు, ఎస్‌టియు పురుషోత్తం, ట్రెజరి, కో–ఆపరేటివ్, వైద్య ఆరోగ్యం, పశు సంవర్ధక, క్లాస్ 4 యూనియన్ తదితర సంఘాల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు.కలెక్టర్‌కు యుటిఎఫ్ వినతిజిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ యుటిఎఫ్ జిల్లా నాయకులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. సివిల్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సభ్య సంఘాల సమావేశం సందర్భంగా జిల్లాలోని వివిధ పాఠశాలలు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరినట్లు యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మురళీమోహన్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.భాస్కరరావు చెప్పారు. మధ్యాహ్న భోజన పథకం బియ్యం అనేక పాఠశాలల వద్దకు చేర్చడం లేదని, దీన్ని సరిచేయాలని కోరారు. నాడు–నేడులో భాగంగా మధ్యలో ఆగిపోయిన తరగతి గదుల నిర్మాణాలను, ఇతర మౌలిక సదుపాయాలు కల్పనను పూర్తి చేయాలని కోరారు. విద్యార్థుల సంఖ్య 45 దాటిన అన్ని ప్రాథమిక పాఠశాలలను మోడల్ ప్రాథమిక పాఠశాలలుగా మార్పు చేయాలన్నారు. పాఠశాలల్లో ముస్తాబు కార్యక్రమం నిర్వహణను ఉపాధ్యాయులకు భారం కాకుండా అవసరమైన నిధులను మంజూరు చేయాలని, ఉపాధ్యాయులపై ఒత్తిడి కలుగకుండా చూడాలని కోరారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో ఉన్నతీకరింపబడిన పండిట్, పిఇటి పోస్టులకు అర్హులైన ఉపాధ్యాయుల నుంచి స్కూల్ అసిస్టెంట్, పిడి ఉద్యోగోన్నతులు ఇవ్వాలని కోరారు.

# 30 గంటల దీక్షల పోస్టర్ ఆవిష్కరణ



**కాజులూరు, కరప, ఫిబ్రవరి 20 (నేటి మనదేశమ్) :** ఈనెల 23, 24 తేదీల్లో కలెక్టరేట్ వద్ద నిర్వహించే 30 గంటలు దీక్షను జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్‌ను ఆవిష్కరించారు. గురువారం స్థానిక అంబేద్కర్ భవనంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎప ి కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.రాజశేఖర్, వల్లు రాజబాబు మాట్లాడారు. కూటమి పార్టీల అధినేతలు ఎన్నికల సందర్భంగా తాము అధికారంలోకి వస్తే కౌలు రైతులను అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారని అన్నారు. తీరా అధికారంలోకి వచ్చి 20 నెలలు కావస్తున్నా కౌలు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. గతంలో కౌలు రైతులకు ఉన్న సిసిఆర్‌సి చట్టాన్ని రద్దుచేసి కౌలు రైతులకు మేలు జరిగేలా 2011లో ఉన్న ఎల్ఇసి చట్టాన్ని తీసుకొస్తామని చెప్పారని అన్నారు. గత రెండేళ్ళుగా కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకంలో ప్రభుత్వ సాయాన్ని అందివ్వలేదన్నారు. తొల కరిలో నష్టపోయిన పంట నష్టం నేటికీ వేయ లేదని, అన్ని పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలని ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు ఇచ్చినా నేటికీ ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోలేదన్నారు. ఈ నేపథ్యంలోనే కౌలు రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23, 24 తేదీల్లో 30 గంటల దీక్షను రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ దీక్షలో కౌలు రైతులు పెద్దఎత్తున పాల్గొని ప్రభు త్వానికి కనువిప్పు కల్పించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో సువారు గోవిందు, కురుపూడి భూచక్రం, పెద్దింశెట్టి త్రిమూర్తులు, నరాల శ్రీనివాసరావు, కట్ట దశరథుడు, పెద్దిన్‌చెట్టు కొండలరావు, కడలి గోవిం దు, మేడిశెట్టి రామారావు, వనం శ్రీనివాసరావు, పింకీ శ్రీనివాసరావు, కుప్పిశెట్టి తులసిరాజు పాల్గొన్నారు. అలాగే కరప మండలంలోని అరట్లకట్ట, కొంగోడు, కొరిపల్లి, గొడ్డటిపాలెం, నడుకుదురు గ్రామాల్లో రాజశేఖర్ పర్యటించారు. 30 గంటల దీక్షను జయప్రదం చేయాలని పోస్టర్‌ను అంటిం చారు. ఈ ప్రచార కార్యక్రమంలో నులుకర్తి వెంకట రమణ, మెరిగి శ్రీను, కందుల కాశీ విశ్వేశ్వరావు, పెంకే చంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగులు నిర్మూలన దినోత్సవం






**మచిలీపట్నం ఫిబ్రవరి 20( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** కృష్ణాజిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డా.యుగంధర్ గారు,ఆర్బీఎస్కేఅధికారిణి డా. హిమబిందు ఆధ్వర్యంలో ఈ రోజు జాతీయ నులిపురుగులు నిర్మూలన దినోత్సవం స్థానిక లేడీ యాంప్థిల్ హై స్కూల్ నందు ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యవేక్షణ అధికారులు డా నీలిమ,డా. పాములు పాల్గొనారు .వీరి ఆధ్వర్యంలో లేడీ యాంప్థిల్ హై స్కూల్ బాలికలకు ఆల్బెండజ్జెల్ మాత్ర యొక్క ప్రాముఖ్యత వివరించారు మరియు ఆ మాత్ర వేసుకోవడం వలన కడుపులోని నులిపురుగులు నివారణ తో పాటుగా మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలు కలిగి ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో బాల స్వస్త్య కార్యక్రమ మెడికల్ ఆఫీసర్ డా.అనూష డెంటల్ డాక్టర్ శ్రీజ మరియు ఇతర సిబ్బంది పాల్గొనారు. జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, టెక్నికల్,వైద్య కళాశాలలోనూ ఈ ఆల్బెండజ్జెల్ మాత్రలు పంపిణీ జరిగింది. ఈ రోజు హాజరుకాని విద్యార్థులకు మరల ఫిబ్రవరి 24 వ తేదిన ఆల్బెండజ్జెల్ మాత్ర ఇవ్వడం జరుగుతుంది అని చెప్పారు.ఈ కార్యక్రమం సంవత్సరానికి రెండుసార్లు చొప్పున ప్రతి ఆరు నెలలకు ఒకసారి జాతీయ స్థాయిలో జరుగుతుంది అని తెలియజేసినారు.

# క్రిమినల్ నేరస్తులపై కృష్ణాజిల్లా పోలీసులు ఉక్కు పాదం

**మచిలీపట్నం ఫిబ్రవరి 20( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** నేరాన్నే ప్రవృత్తిగా కలిగి, ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న కెటిఎమ్ పండు పై జిల్లా ఎస్పీ నివేదిక ఆధారితంగా తక్షణమే పిడి యాక్ట్ అమలు పరచాలని రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉత్తర్వులు జారీ అయ్యాయి. శాంతిభద్రతలకు విఘాతం కలిగేలా వ్యవహరిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు అని జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ తెలిపారు. సమాజంలో ప్రతి వ్యక్తి శాంతిభద్రతల పరిరక్షణలో భాగమవ్వాలి గాని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ ప్రాణహాని కలిగేలా వ్యవహరిస్తే అలాంటివారు ఎంతటి వారైనా సరే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని నిరూపించారు కృష్ణా జిల్లా పోలీసులు. అందులో భాగంగా జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు గతంలో అతనిపై ఉన్న నేరచరిత్రను ఆధారంగా తీసుకొని నివేదికను తయారుచేసి రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్ డీ.కే బాలాజీ ప్రభుత్వానికి అందించారు. అందులో భాగంగా శుక్రవారం కృష్ణాజిల్లా పెనమలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో అలవాటు పడిన గ్యాంగ్ వార్లను ప్రేరేపిస్తున్న నేరస్తుడిపై పోలీసు వారి విజ్ఞప్తి మేరకు పీడీ యాక్ట్ (ప్రివెంటివ్ డిటెన్షన్) సంబంధిత ఉత్తర్వులు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. ఈ సందర్భంగా కృష్ణాజిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ ఇలాంటి నేరాలకు పాల్పడుతున్న మరొక 15 మందిని జిల్లాలో గుర్తించామని, రెండు లేదా అంతకన్నా ఎక్కువ నేరాలలో పాల్గొన్న వారిని ఎంపిక చేసి, వారిలో ఎవరైతే తీవ్రమైన నేరాలకు పాల్పడ్డారో వారిపై పిడి యాక్ట్ ప్రయోగించేందుకు అన్ని రకాల ప్రణాళికలు తయారు చేయడం జరుగుతుందని తెలిపారు.

# రామాలయ నూతన సింహద్వారా పూజా కార్యక్రమం



**మచిలీపట్నం ఫిబ్రవరి 20( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** కానూరు పంచాయతీ లోని వన్నారు కానూరు గ్రామం లోని కృష్ణా జిల్లా తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ ఆధ్వర్యంలో రామాలయ నూతన సింహ ద్వార ముహూర్త పూజ కార్యక్రమము ఘనముగా నిర్వహించారు. పూజా కార్యక్రమం లో గోపు సత్యనారాయణ దంపతులు పాల్గొని రాముడు అంటే కేవలం భక్తి మాత్రమే కాదని, ఆయన ఒక ఆదర్శమని, రామ మందిరం భారతదేశ సమగ్రతకు, అభివృద్ధికి ప్రతీకగా నిలుస్తుందని ఆయన అన్నారు.ప్రతి గ్రామంలో రామాలయం ఉండాలని తెలిపారు.. ఈ కార్యక్రమంలో గోపు వెంకన్న పాండు దంపతులు, గోపు ప్రతాప్, నరేష్ దంపతులు, బొలిశెట్టి నాని దంపతులు, గోపు వెంకట రమణ దంపతులు, ఈవన వెంకన్న దంపతులు, వీర శ్రీనివాసరావు దంపతులు, జొన్నల రాంబాబు, ఈవన రామారావు, వీర పెద్దిరాజులు, గోపు కనక పెద్ది రాజులు పాల్గొన్నారు.

# ఘనంగా రవీంద్ర భారతి పబ్లిక్ స్కూల్ స్నాతకోత్సవం




**మచిలీపట్నం ఫిబ్రవరి 20( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** మచిలీపట్నం లో విజయవాడ రవీంద్ర భారతి పబ్లిక్ స్కూల్ స్నాతకోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జి కెవి రామకృష్ణయ్య పాల్గొన్నారు . ఈ సందర్భంగా న్యాయ సేవధికార సంస్థ కార్యదర్శి , జిల్లా సీనియర్ సివిల్ జడ్జి రామకృష్ణయ్య మాట్లాడుతు పిల్లలతో తల్లిదండ్రులకు ఎక్కువ సమయం గడపాలని సూచించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని దీనివల్ల శారీరక దృఢత్వం తో పాటు మానసిక దృఢత్వం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బసవయ్య జోనల్ ఇంచార్జి రమేష్ ,కిరణ్మయి ఉదయ , ఉపద్యాయని, ఉపాధ్యాలు పాల్గొన్నారు.

# పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎంపీ




**మచిలీపట్నం ఫిబ్రవరి 20( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** శుక్రవారం ఢిల్లీలోని పార్లమెంట్ హౌస్ లో జరిగిన పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సమావేశంలో మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి పాల్గొన్నారు. ఈ సమావేశంలో స్కిల్ ఎక్విజేషన్ అండ్ నాలెడ్జ్ డ్జ అవేర్నెస్ లైవ్లీహుడ్ ప్రమోషన్ విధి విధానాలను గురించి కమిటీ సభ్యులతో చర్చించారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు, స్కిల్ డెవలప్ మెంట్ మంత్రిత్వ శాఖ సెక్రటరీ మిస్ దేభాషిణి ముఖర్జీ, అడిషనల్ సెక్రటరీ నిరంజన్ కుమార్ సుభాన్షు, జాయింట్ సెక్రటరీ మిస్ హీరా ఉస్మా, ఎన్ఐఎం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజశేఖర్, ఎన్ ఎస్ టి సి జనరల్ మేనేజర్ సలీల్ నాగ్ పాల్ కంప్రో ల్టర్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా, డిప్యూటీ సీఏజీ ఆనంద్ బజాజ్, అడిషనల్ కాగ్ లు సమర్ కాంత్ఠాకూర్ సోరబ్ కుమార్, డైరెక్టర్ జనరల్ గురువిన్ సిద్ధూ డైరెక్టర్ కరణ్ వోహ్రా ఉన్నతాధికారులు తదితరులు ఎంపీ తో ఉన్నారు.

# విద్యార్థికి ఫీజు తిరిగి చెల్లించండి..

## కృష్ణాజిల్లా పర్మనెంట్ లోక్ ఆదాలత్ ఆదేశాలు...

**మచిలీపట్నం ఫిబ్రవరి 20( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** మచిలీపట్నం కు చెందిన విద్యార్థికి తాను చెల్లించిన ఫీజు 89,500 రూపాయలను ఆరు శాతం వడ్డీతో ?2,000 కోర్టు ఖర్చులతో రెండు నెలల్లోపు చెల్లించాలని విజయవాడ లబ్బీపేట ఫ్రిడ్జ్(ఫీట్ జేఈఈ) విద్యాసంస్థను ఆదేశిస్తూ కృష్ణాజిల్లా పెర్మనెంట్ లోక్ అదాలత్ పర్ పబ్లిక్ యూటిలిటీ సర్వీసెస్ చైర్మన్ ఓ. వెంకట నాగేశ్వరరావు సభ్యులు ఎస్. నరసింహారావు మచిలీపట్నంలో శుక్రవారం తీర్పు చెప్పారు. మచిలీపట్నం ఈడేపల్లి శ్రీనివాస్ నగర్ కు చెందిన వై. సీతారామయ్య తన కుమారుడు అగస్త్యను 2022 ఇంటర్మీడియట్ కోర్సు కోసం విజయవాడ లబ్బీపేట లోని ఫ్రిడ్జ్ విద్యాసంస్థలు చేర్పించారు. ఇంటర్ మొదటి సంవత్సరం కోర్స్ నిమిత్తం వివిధ పద్దులు కింద 96,500ఫీజ్ వసూలు చేశారు.. నిబంధనలకు విరుద్ధంగా ఒకే రూములో ఆరు విద్యార్థులు ని పెట్టడం సరైన టిఫిన్ భోజనాలు లేకపోవడంతో విద్యార్థి తండ్రి రెండు రోజులకే కాలేజీకి వెళ్లి తమ కుమారుడికి రెండు రోజులు ఖర్చులు మినహాయించుకుని మిగిలిన డబ్బులు తిరిగేమని అడిగితే విద్యాసంస్థ వారు నిరాకరించారు. విద్యార్థి తండ్రి సీతారామయ్య స్థానిక న్యాయవాది తాత రవి ద్వారా లీగల్ నోటీసు ఇప్పించిన విద్యాసంస్థ ఫీజు వాపస్ ఇవ్వలేదు. తనకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ విద్యార్థి తండ్రి కృష్ణాజిల్లా పర్మనట్ లోక్ దాలతో ఫిర్యాదు దాఖలు చేశారు. ఉభయవాదులను విన్న పిదప విద్యార్థి చెల్లించిన సొమ్మును96,500 ఆరు శాతం వడ్డీతో రెండు నెలలు చెల్లించాలని రెండు వేల రూపాయలు కోర్టు ఖర్చులు కూడా చెల్లించాలని ఆదేశిస్తూ చెప్పారు.

# వెంకటేశ్వర స్వామి కి అపకీర్తి మూట కట్టింది కూటమి ప్రభుత్వం....

## మాజీ మంత్రి పేర్ని నాని



**మచిలీపట్నం ఫిబ్రవరి 20( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** శాసనమండలి సమావేశంలో ఫిర్యాదు చేయడానికి వెళ్ళిన వైఎస్ఆర్సిపి నాయకులు దేవదేవుడు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి చిత్రపటాలను చెప్పులు బూట్లు వేసుకుని తాకి అపవిత్రం చేశారంటూ ఆర్థిక మంత్రి కేశవ్ చేసిన ఆరోపణలపై స్పందించిన మాజీ మంత్రి పేర్ని నాని. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో పేర్ని నాని మాట్లాడుతూ లడ్డు కల్తీ వ్యవహారం పై అసత్యాలను ప్రచారం చేస్తూ దేవదేవుడు వెంకటేశ్వర స్వామి కి అపకీర్తి మూట కట్టింది కూటమి ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. కోట్లాదిమంది హిందువుల మనోభావాలను కల్తీ నెయ్యి పేరిట వేదనకు గురిచేసిన పాపం కూటమి ప్రభుత్వాని వదిలి పెట్టదు తప్పక మూల్యం చెల్లించుకోవాలన్నారు. హెరిటేజ్ కంపెనీకి వాటారులుగా ఉన్న వ్యక్తులకు,కూటమి ప్రభుత్వం ఆరోపిస్తున్నట్లుగా కల్తీ నెయ్యిలో ని ముద్దాయిలకు ఉన్న సంబంధాలపై సిబిఐ ఎంక్వయిరీ చేసే దమ్ము కూటమి ప్రభుత్వానికి ఉందా అన్నారు. కల్తీ నెయ్యి వ్యవహారంలోని వ్యక్తులు ప్రత్యక్షంగానో లేక పరోక్షంగానో హెరిటేజ్ సంస్థ అభివృద్ధికి తోడ్పడిన వారే అని ఎద్దేవా చేశారు. వ్యాపార కార్యకలాపాలకు భోలే బాబాకు లింకు కలపొద్దు అంటూ కోర్టు నుంచి అడ్రస్ తెచ్చుకున్న హెరిటేజ్ సంస్థ బోలె బాబాకు హెరిటేజ్ సంస్థకు ఉన్న సంబంధాలను వెల్లడించాలి అని పేర్ని నాని డిమాండ్ చేశారు.

# ప్రత్యేక ఉపకారాగారం ను సందర్శించిన జిల్లా కె.వి రామకృష్ణయ్య బోర్డ్ ఆఫ్ విజిటర్స్




**మచిలీపట్నం ఫిబ్రవరి 20( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** భారత సుప్రీం కోర్ట్ ఆదేశాల మేరకు సుకన్య శాంత ఎం భారత్ యూనియన్, ఇతరుల కేసుల ననుసరించి భారత దేశవ్యులో ఉన్న జైళ్ల స్థితిగతులు, ముద్దాయిలకు ఇస్తున్న సదుపాయములు, వసతులు మరియు కుల, మత సంబంధిత విచక్షణ గురించి తనిఖీలలో భాగముగా శుక్రవారం స్పెషల్ సబ్ జైల్, మచిలీపట్నం నకు బోర్డు ఆఫ్ విజిటర్స్ తో జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ న్యాయ మూర్తి, సీనియర్ సివిల్ జడ్జ్ కె.వి రామ కృష్ణయ్య , ఎస్ పోతు రాజు , రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ మచిలీపట్నం, డాక్టర్ పి యుగంధర్ డిస్ట్రిక్ట్ మెడికల్ ఒ హెల్త్ ఆఫీసర్, ఎ. రమణ రావు, సూపరింటెండిగ్ ఇంజనీర్ పంచాయత్ రాజ్ మచిలీపట్నం, బిఎస్సి శేఖర్ సింగ్, డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ మచిలీపట్నం , ఎస్.కె షాహీద్ బాబు, డిస్ట్రిక్ట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ మచిలీపట్నం, బ్రహ్మం డిస్ట్రిక్ట్ ఎంప్లాయి మెంట్ ఆఫీసర్ మచిలీపట్నం, ఎన్ పద్మావతి, డిస్ట్రిక్ట్ అగి)కల్చర్ ఆఫీసర్ మచిలీపట్నం, ఆర్ వెంకటేశ్వర రావు, డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ఆఫీసర్ మచిలీపట్నం తదితరులు అధికారులు సందర్శించారు. అందరు మద్దయిలతో సంభాషించి జైలులో అందుతున్న సదుపాయముల గురించి, శుభ్రత, ఆహారం, న్యాయ సహాయము, ముద్దాయిలతో జైలు నందు చేయుంచుచున్న పనులలో ఏమైన కుల వివక్షత చూపు తున్నారని ముద్దయిలను అడిగి తెలిసి కొన్నారు. సబ్ జైలు ఖైదీ లందరు మంచి పరివర్తనతో మెలగాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమములో లీగల్ ఎయిడ్ డిఫెన్సు కౌన్సిల్ అడ్వకేట్ చీలి ముసలయ్య, జైల్ సూపరింటెండెంట్ పిల్లా రమేష్. డిప్యూటి జైలర్ టి మాలి బాబు జైల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం



**ఉంగుటూరు ఫిబ్రవరి 20( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం చేబ్రోలులోని కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ వార్షికోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామివారి కల్యాణాన్ని కనులపండుగగా నిర్వహించారు. చేబ్రోలుకి చెందిన కూనపరారాజు మురళీకృష్ణరాజు-దుర్గాదేవి దంపతులు పీటలపై కూర్చొని కల్యాణ క్రతవు జరిపించారు. అనంతరం భక్తులకు అన్నసమారాధన ఏర్పాటు చేశారు. సర్పంచ్ రాందే లక్ష్మీ సునీత, మాజీ సర్పంచ్ రాందే రాజారావు, బొండాడ ప్రసాద్, బొమ్మిడి అప్పారావు, మంతెన ప్రకాష్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# అహోబిలంలో అమృతవల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు

**ఆళ్లగడ్డ గ్రామీణం ఫిబ్రవరి 20( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** మండలంలోని ప్రముఖ వైష్ణవి క్షేత్రమైన అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో శుక్రవారం అమృతవల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ముఖద్వారం మండపంలో అమృతవల్లి అమ్మవారిని కొలువుంచి నవ కలశాలతో పంచామృతాభిషేకం చేశారు . పసుపు, చందనం, కర్పూరం వంటి లేపనాలు సమర్పించి ధూప దీపాలతో మంగళహారతి అందించారు. అనంతరం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. సాయంత్రం మంగళగిరి పీఠంపై అమ్మవారిని ఊరేగించనున్నారు. బ్రహ్మోత్సవాలకు ముందు వచ్చే శుక్రవారం.. ఏడాది ఆఖరి శుక్రవారంగా పరిగణించి అమ్మవారికి విశేష కైంకర్యాలు నిర్వహిస్తామని ఆలయ ప్రధాన అర్చకుడు కిడాంబి వేణుగోపాలన్ తెలిపారు.



# తెలుగు భాష సాంప్రదాయాలను పరిరక్షించుకోవాలి

## ... పద్మశ్రీ దాలిపర్తి ఉమామహేశ్వరి




**మచిలీపట్నం ఫిబ్రవరి 20( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** తెలుగు భాష, సాంప్రదాయ కళలను పరిరక్షించు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పద్మశ్రీ కళా రత్న, కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కార గ్రహీత దాలిపర్తి ఉమామహేశ్వరి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో భారతీయ సాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మన సాంప్రదాయ కళలను పరిరక్షించుకోకపోతే తెలుగు జాతి అంతరించిపోయే ప్రమాదం ఉందన్నారు. సంస్కృత భాష తరువాత 56 అక్షరాలతో సుసంపన్నమైన తెలుగులోనే త్యాగరాజు వంటి ప్రముఖులు కీర్తనలు రాసి గానం చేశారన్నారు. ఎన్సిహెచ్ కృష్ణమాచార్యులు వద్ద సంస్కృత భాషలో హరికథాగానం నేర్చుకుని తెలుగు సంస్కృతాలలో హరికథ గానం చేస్తూ దేశ విదేశాలలో మన్ననలు పొందానని అన్నారు. మన కూచిపూడి నాట్యం జగద్విఖ్యాతి చెందిందన్నారు. నాగార్జున విశ్వవిద్యాలయం యోగ శాఖ ప్రధాన ఆచార్యులు డా. ఎ రాధిక మాట్లాడుతూ యోగ సాధకులు యమ, ప్రాణాయామ, ప్రత్యాహార, సమాధి స్థితులను అధ్యయనం చేయాలన్నారు. దేశ విదేశాలలో నేడు యోగకు ప్రాచుర్యం పెరిగిందని అన్నారు. ఉపాధి కోసం ఆంగ్ల భాషను అభ్యసించిన తెలుగు భాషను విస్మరించరాదన్నారు. కృష్ణా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల డీన్ ఆచార్య వై కే సుందర కృష్ణ మాట్లాడుతూ మన సంప్రదాయాలను మరువరాదన్నారు. సిరి కవి డాక్టర్ చింతలపాటి మురళీకృష్ణ సంభాషణ రూపంలో చేసిన మేఘసందేశం గానం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భారతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హరికథకులు మడమల రాంబాబు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మాజీ సలహాదారు దిట్టకవి వెంకటేశ్వరరావు, కృష్ణాజిల్లా స్పోర్ట్స్ అధికారి ఝాన్సీ లక్ష్మి, మైనారిటీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ డా. హసీం బేగ్, పరిషత్ కార్యదర్శి ముదిగొండ శాస్త్రి, జిల్లా గ్రంథాలయ కార్యదర్శి వేములపల్లి రవికుమార్ ప్రసంగించారు. ఈ సందర్భంగా అతిథులను, డా చింతలపాటి మురళీకృష్ణ, ఎం రాంబాబు కూచిపూడి నర్తకి శివలెంక ఉషా కిరణ్, నాట్యాచార్యులు వై పూర్ణచంద్రరావు, భగవద్గీత పారాయణి జొన్నలగడ్డ మాధవిలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో సాహితీ ప్రియులు, యోగ సాధకులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను కార్మికులకు అందించడానికి భారతీయ జనతా మాజ్దూర్ సెల్ కృషి చేస్తుంది




## ఏపీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఖలీఫా తుల్లా బాషా

**నందిగామ ఫిబ్రవరి 20( నేటి మనదేశమ్ ప్రతినిధి) :**కార్మికుల సంక్షేమశీ కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కార్మికులకు అందించడానికి భారతీయ జనతా మాజ్దూర్ సెల్ కృషి చేస్తుందాని భారతీయ జనతా మాజ్దూర్ సెల్ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఖలీఫా తుల్లా బాషా అన్నారు. N TR జిల్లా నందిగామలో భారతీయ జనతా మాజ్దూర్ సెల్ రాష్ట్ర స్థాయి సమావేశంకు అధ్యక్షత వహించి మాట్లాడారు. ఈ సమావేశం కు అన్ని జిల్లా ల నుంచి దీజీవీజ నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంకు ముఖ్య అతిధిగా దీజీవీజ జాతీయ అధ్యక్షులు శ్రీ అర్నాబ్ చట్టార్జి పాల్గొని మాట్లాడుతూ దేశావ్యాప్తంగా కార్మికుల శ్రేయసు కోసం దీజీవీజ పనిచేస్తుందాని ప్రధాని నరేంద్ర మోడీ నేత్రత్వమ్ లో దేశం ముందాంజలో నడుస్తుందన్నారు. అసంఘాటీత కార్మికుల భద్రత కోసం ఈ శ్రమ్ కార్డులు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న మనకి అవగహన లేని కారణంగా ఈ శ్రమ్ కార్డులు చాలా మంది తీసుకోవడం లేదని దీజీవీజ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఖలీఫా తుల్లా బాషా నేత్రత్వం లో ఈ శ్రమ్ కార్డు మరియు సంక్షేమ పథకాలు గురించి అవగాహనా కల్పించడానికి కార్మిక శాఖ అధికారులతో కలసి అవగహన సదస్సు లు పెట్టి అనేక మంది కీ ఈ శ్రమ్ కార్డులు ఇప్పించిన ఘనత దీజీవీజ కే దక్కిందని అన్నారు. మొబెల్ ఆరోగ్య కేంద్రాలు కార్మికుల కోసం కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. దీజీవీజ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఖలీఫా తుల్లా బాషా మాట్లాడుతూ కార్మికుల శ్రే యస్సు కోసం వంద సంవత్సరాలనుండి ఉన్న పాత కార్మిక చట్టాలను మారుస్తూ కార్మిక శ్రేయస్సు కోసం కొత్తగా 4 కోడ్ కార్మిక చట్టం తెస్తే కమ్యూనిస్ట్ నాయకులు తమ ఉనికి చాటుకోవడానికి కొత్త 4 కోడ్ పై తప్పుడు ప్రచారం చేస్తూ కేంద్ర ప్రభుత్వం పై వ్యతిరేక తేవడానికి ప్రయత్నంలో వున్నారని ఉనికి కోసం కార్మికుల లో ఆశాంతి నెలకొల్పితే కమ్యూనిస్ట్ నాయకులు తగిన మూల్యం చెల్లిచుకోవడం తప్పదాని హెచ్చరించారు. ఈ కార్యక్రమం విజయ వంతంగా నిర్వహించిన దీజీవీజ ఏపీ రాష్ట్ర ఆర్గానేజ్ సెక్రటరీ శ్రీమతి. మన్నెం ఉషా గారి కీ దీజీవీజ ఏపీ ప్రధాన కార్యదర్శి గుప్తా బాలకృష్ణ మిగతా సభ్యులుకు అభినందనశీ లు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా దీజీవీజ జాతీయ ఉపాధ్యక్షులు



గంగోలి, దీజీవీజ జాతీయ యూత్ అధ్యక్షులుశ్రీ. దీపక్ శర్మ, దీజీవీజ జాతీయ మహిళా విభాగం జాతీయ కార్యదర్శి మధుమంతి గంగోలి, నందిగామ మున్సిపల్ చైర్మన్ శ్రీమతి మండవ కృష్ణకుమారి, నందిగామ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీమతి పిట్టల శ్రీదేవి, నందిగామ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీ జ్వాలా ప్రసాద్, బిజెపి ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి శ్రీ పోరుగండి నరసింహారావు, బిజెపి ఎన్టీఆర్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు శ్రీ తొర్లిగొండ సీతారామయ్య, బిజెపి ఎన్టీఆర్ జిల్లా మాజీ కిసాన్ మోర్చా అధ్యక్షులు శ్రీ కొత్త సాంబశివరావు, నిజాంపట్నం ఇంచార్జి షేక్. బాజీ షరీఫ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా దీజీవీజ సంస్థ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామ స్థాయి వరకు తీసుకెళ్లడం ప్రతి కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమమే సంస్థ ప్రధాన లక్ష్యమశీ గా పనిచేయాలని వక్తలు తమ ప్రసంగాలలో చెప్తూ కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను ప్రజలకు వివరించి, ప్రతి కార్యకర్త గ్రామ స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర, జిల్లా మరియు మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన నాయకులు సంస్థ భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలను వివరించారు

Edited, Printed, Published and Owned by K.S. Rangasayi and published from D.No: 1-3/21-16, Kamakotinagar, Vidyadharapuram, Vijayawada-520 012. (A.P.) and Printed at SKYLINE PRESS, D.No: 1-3/21-16, Kamakotinagar, Vidyadharapuram, Vijayawada-520 012. (A.P.), Associate Editor : K. Neeraja, Ph: 0866-2411299. E-mail: netimanadesam.vja@gmail.com